నేటి నుంచి శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలు

కడ్తాల్, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:
కడ్తాల్‌మండలంలోని మైసిగండిగ్రామంలో దుగ్వేదగంగగుళ్ళుగా పిలువబడే ఆలయములే శివాలయ, రామాలయ ఆలయములు. ప్రతి ఏటా శ్రీరామనవమి పురస్కరించుకొని ఆలయాల్లోని శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలు ఆలయఫౌండర్, ట్రస్టీ, చైర్మన్ సిరోలి పండునాయక్, ఈఒ స్నేహలతల ఆధ్వర్యంలో పూర్తి ఏర్పాట్లుచేశారు. శనివారం మొదటిరోజు విఘ్నేశ్వరపూజ పుణ్యాహవచనము అఖండజ్యోతి స్థాపన ధ్వజారోహణము హోమశాలప్రవేశము. 6న ఆదివారం సీతారాములకళ్యాణమహోత్సవం. 7న సోమవారం ఉదయం చక్రతీర్థం, పుష్కరస్నానము, పూర్ణాహుతి, కార్యక్రమాలతో ఉత్సవాలు ముగుస్తాయి అన్నారు. కళ్యాణమహోత్సవానికి తెలంగాణరాష్ట్ర దేవాలయ ధర్మాదాయశాఖవారిచే ముత్యాల తలంబ్రాలు పట్టువస్త్రములు ఆనవాయితీగా సమర్పించబడును. సీతారాములకళ్యాణం చూడడానికి హైదరాబాద్ చుట్టుపక్కల ప్రాంతాలనుండి అధికసంఖ్యలో భక్తులు పాల్గొంటారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చలువపందిళ్ళు మంచినీటివసతులు. అన్నప్రసాదాలు అన్ని ఏర్పాట్లుచేసినట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు.

వైభవంగా కొమరబండ శ్రీబుగ్గరామేశ్వరస్వామి రథోత్సవం

షాబాద్, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:
మండలంలోని కొమరబండ శ్రీబుగ్గరామేశ్వరస్వామి దేవాలయ బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం రథోత్సవాన్ని కన్నులపండగగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయ చైర్మన్ బేవెళ్ల వెంకటయ్య మాట్లాడుతూ.. ఆధ్యాత్మిక చింతనతోనే ప్రతి ఒక్కరికి మానసిక ప్రశాంతత కలుగుతుందన్నారు. మరో మూడురోజులు ఉత్సవాలునిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం గ్రామంనుండి బుగ్గరామేశ్వరస్వామి దేవాలయం వరకు భక్తులు చెక్కభజనలు కోలాటాలతో స్వామివారి కీర్తనలు చేస్తూ కోలాహలంగా పాటలు పాడుకుంటూ రథోత్సవంలో పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో దేవాలయ వైస్ చైర్మన్ మాధవ రెడ్డి. గ్రామ కమిటీ అధ్యక్షులు సుభాష్ చంద్రబోస్ కమిటీ సభ్యులు సత్యనారాయణల, సునీత, రాణి, గ్రామస్థులతోపాటు మండల ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

వక్ఫ్ సవరణబిల్లు ఆమోదంపై ఎంపిపి హర్షం


ఎంపి రాజేందర్‌ను సన్మానించి పూలమొక్కను అందజేస్తున్న మాజీ ఎంపిపి సుదర్శన్‌రెడ్డి

ఘట్‌కేసర్, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:
లోక్‌సభలో వక్ఫ్ సవరణ బిల్లుకు ఆమోదంతెలుపడంపట్ల బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు-ఘట్‌కేసర్ మాజీ ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి హర్షం వ్యక్తంచేస్తూ ఎంపిని కలిశారు. వక్ఫ్‌బోర్డు బిల్లును లోక్‌సభ ఆమోదించడంతో సుదర్శన్‌రెడ్డి ఢిల్లీలో మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్‌ను ఆయననివాసంలో కలిసి శాలువాతోసన్మానించి పూలమొక్కను అందజేశారు. భారత దేశం అత్యున్నత చట్టసభ చరిత్రలో వక్ఫ్‌బిల్లు మరొక కలికితురాయిగా నిలిచిపోతుందన్నారు. ఓట్లకోస ం కాంగ్రెస్ పార్టీ విషసర్పాలను పెంచి పోషిస్తుందని వక్ఫ్‌బోర్డు బాధిత కుటుంబాలకు బిల్లుకు సవరణ చేయడం దోహపడుతుందని, వక్ఫ్‌బోర్డు ఇష్టారీతిన ఉన ్న అధికారాలను రద్దు చేయడం చారిత్రాత్మక నిర్ణయమని పేర్కొన్నారు. అధికారులు, జడ్జీల ద్వారానే వక్ఫ్‌బోర్డు నిర్వహణ జరుగుతుందని, ఇద్దరు మహిళలకు బోర్డులో ముస్లిం వర్గాల నుంచి విద్యావంతులకు అవకాశం ఉంటుందన్నారు. ప్రభుత్వభూములను కూడా వక్ఫ్ ఆస్తులుగా పరిగణించే అసంబద్ధ అధికారాలు తొలగించడం బిల్లుద్వారా అందరూ సమానమేనని చాటుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ మల్లిఖార్జున్‌ముదిరాజ్, నాయకులు సుదర్శన్, వెంకటేశ్ తదితరులు ఉన్నారు.

ఆమనగల్లు బార్ అసోసియేషన్ ప్రమాణస్వీకారం

గజమాలతో సన్మానం పొందుతున్న
బార్ అసోసియేషన్ అధ్యక్షులు అండేకర్ యాదిలాల్, జడ్జ్ కాటం స్వరూప

ఆమనగల్లు, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:
ఆమనగల్లు బార్ అసోసియేషన్ నూతనకమిటీ ప్రమాణ స్వీకారోత్సవం శుక్రవారం అట్టహాసంగా జరిగింది. ఎన్నికల అధికారి ప్రముఖ సీనియర్ న్యాయవాది లక్ష్మణశర్మ, బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు మల్లేపల్లి జగన్ చేతులమీదుగా బార్ అసోసియేషన్ కమిటీ నూతన అధ్యక్షుడు అండేకర్ యాదిలాల్‌తోపాటు ఉపాధ్యక్షులు ఏర్పుల రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి దుడ్డు ఆంజనేయులు, సంయుక్త కార్యదర్శి విజయ్‌కుమార్, కోశాధికారి కొప్పు కృష్ణ క్రీడా సాంస్కృతిక కార్యదర్శి ఏ.శేఖర్, గ్రంథాలయ కార్యదర్శి వసుప్పుల మల్లేష్‌లు నియామక పత్రాలు స్వీకరించి బాధ్యతలు చేపట్టారు. జూనియర్ సివిల్‌జడ్జి కాటం స్వరూప, కోర్టు సూపరిండెంట్ మురళీధర్‌లు కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. బార్ అసోసియేషన్ కార్యాలయం ఎదుట న్యాయవాదుల నుండి నూతనకమిటీ ఘనసన్మానం పొందింది. ఈసందర్భంగా జరిగిన సమావేశంలో అధ్యక్షులు యాదిలాల్ మాట్లాడుతూ ఆమనగల్లు బార్ అసోసియేషన్ అభివృద్ధికి, న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి పాటుపడతానని పేర్కొన్నారు. న్యాయవాదులకు ప్రభుత్వం రక్షణకల్పించేవిధంగా పైఅసోసియేషన్‌లతోకలిసి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చేందుకు కృషి చేస్తానని యాదిలాల్ తెలిపారు. కార్యక్రమంలో కల్వకుర్తి బార్ అసోసియేషన్ నూతన అధ్యక్షులు నరేందర్‌రెడ్డి, సీనియర్ న్యాయవాదులు లక్ష్మణశర్మ, వెంకట్‌రెడ్డి, వెంకటేశ్వరరావు, లక్ష్మీనారాయణ, వెంకట్‌గౌడ్, భాస్కర్‌రెడ్డి, జమీల్, జానకిరాములు, కృష్ణయ్య, మల్లేష్‌గౌడ్, న్యాయవాదులు గణేష్‌గౌడ్, సంతోష్, మల్లేష్, దేవేందర్, శేఖర్, బిక్యానాయక్, సర్దార్‌నాయక్, మురళీకృష్ణ, శ్రీనివాస్, ఆంజనేయులు, శిరీష్ తదితరులు ఉన్నారు.

శామీర్‌పేటసొసైటీ నెంబర్‌వన్‌గా ఉండాలి

-మాజీ మంత్రి, ఎమ్మెల్యే పి.సబితాఇంద్రారెడ్డి

-చైర్మన్ ఆర్.మధుకర్‌రెడ్డిని అభినందించిన ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి
-ఫామ్‌హౌజ్‌లో బిఆర్ఎస్ అధినేత కెసిఆర్‌ను కలిసి తిరుగు ప్రయాణంలో శామీర్‌పేట సొసైటీని సందర్శించిన వైనం సందర్శించిన వైనం

రైతు సేవాసహకారసంఘం సందర్శించిన మాజీమంత్రి, ఎమ్మెల్యే పి.సబితాఇంద్రారెడ్డి

శామీర్‌పేట, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:
శామీర్‌పేట రైతుసేవాసహకారసంఘం భవిషత్‌లో తెలంగాణరాష్ట్రంలోనే నెంబర్‌వన్‌గా ఉండాలని, సొసైటీ పురోభివృద్ధి సాధించటానికి చైర్మన్ ఆర్.మధుకర్‌రెడ్డి, పాలకవర్గం చేస్తున్న కృషి అభినందనీయమని మాజీమంత్రి, ఎమ్మెల్యే పి.సబితాఇంద్రారెడ్డి ప్రశంసించారు. శుక్రవారం సాయంత్రం శామీర్‌పేట రైతుసేవా సహకార సంఘంను బిఆర్ఎస్ పార్టీకి చెందిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డితోపాటు వికారాబాద్‌జిల్లాకు చెందిన మాజీ ఎమ్మెల్యేలు ఆనంద్, మహేశ్వర్‌రెడ్డి, పి.రోహిత్‌రెడ్డిలు బిఆర్ఎస్ నాయకులు సందర్శించి సొసైటీ పురోభివృద్ధిని చూసి వారు సంతృప్తిని వ్యక్తంచేశారు. అయితే నగరంనుంచి శామీర్‌పేట రాజీవ్‌రహదారిన ఎర్రవల్లిలోని మాజీ సిఎం కెసిఆర్ ఫామ్‌హౌజ్‌కు వెళ్లి వారుకలిశారు. ఆతరువాత మాజీ సిఎం కెసిఆర్ ఫామ్‌హౌజ్ నుంచి వారు తిరిగి నగరానికి వెళ్తూ శామీర్‌పేట రాజీవ్‌రహదారి పక్కనే శామీర్‌పేట సొసైటీని మాజీమంత్రి, ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డితోపాటు వికారాబాద్ జిల్లాకు చెందిన మాజీ ఎమ్మెల్యేలు ఆనంద్, మహేశ్వర్‌రెడ్డి, రోహిత్‌రెడ్డిలు సందర్శించారు. సంఘం పనితీరు గురించి చైర్మన్ ఆర్.మధుకర్‌రెడ్డి వారికి వివరించారు. సొసైటీ కార్యాలయ ప్రాంగణంలో ఉన్న షాపింగ్ కాంప్లెక్స్, వివిధ విభాగాలను లాకర్, గోదాం, ఆఫీస్, పలు వాటిని వారు పరిశీలించారు. ఈ సందర్భంగా మాజీమంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పి.సబితాఇంద్రారెడ్డి మాట్లాడుతూ గతంలో శామీర్‌పేట సొసైటీ పూర్వభవనంలో ఉండేదని ఈ ఐదేళ్లలో సంఘం ఎంతో పురోభివృద్ధి చెంది నూతన భవనసముదాయంలో శామీర్‌పేట రైతుసేవా సహకారసంఘం పనిచేయటం సంతోష కరమన్నారు. శామీర్‌పేట సొసైటీ పరిధిలో ఉన్న మూడుచింతలపల్లి మండల కేంద్రంలోనూ సొసైటీ భవనంనిర్మించటం, శామీర్‌పేట, మూడుచింతలపల్లిలోనూ గోదాంలను నిర్మించుకోవటం, షాపింగ్ కాంప్లెక్స్‌లు నిర్మాణాలు చేసుకోవటం అభినందనీయమన్నారు. రైతులకు మరిన్ని సేవలు అందిస్తూ రాష్ట్రంలోనే నెంబర్‌వన్‌గా సొసైటీ రాణించాలని సబితాఇంద్రారెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు చైర్మన్ ఆర్.మధుకర్‌రెడ్డి, వైస్‌చైర్మన్ ఎం,ఐలయ్యయాదవ్, డైరక్టర్లు వి.భూమిరెడ్డి, నరేందర్‌రెడ్డి, మండల బిఆర్ఎస్ అధ్యక్షులు ఎస్.మోహన్‌రెడ్డి, మండల పార్టీ నాయకులు వంగ వెంకట్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సన్నబియ్యం పంపిణీ పారదర్శకంగా చేపట్టాలి

-జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 04, ప్రభాతవార్త:
జిల్లాలో సన్నబియ్యం పంపిణీ పారదర్శకంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్ అధికారులకు సూచించారు. శుక్రవారం రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నబియ్యం పంపిణీ కార్యక్రమంపై రాష్ట్ర పౌరసరఫరాల శాఖామంత్రి ఎన్. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ప్రభుత్వ ప్రధానకార్యదర్శి శాంతకుమారి, జిల్లాకలెక్టర్లు, అదనపుకలెక్టర్లు, పౌరసరఫరాల అధికారులకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పలుసూచనలు, సలహాల ం అందజేశారు. సన్నబియ్యంపంపిణీ కార్యక్రమంలో ప్రజాప్రతి నిధుల ను భాగస్వాముల ంగాచేయాలని పౌరసర ఫరాలశాఖామంత్రి ఎన్. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అధికారులకు సూచించారు. సన్నబియ్యం రవాణాకు సంబంధించి కావలసిన అద్దెవాహనాలు సిద్ధం చేసుకోవాలని మంత్రి అధికారులకు సూచించారు. ప్రజాపాలనలో రేషన్‌కార్డులకై వచ్చిన దరఖాస్తులు క్షుణ్ణంగా పరిశీలించి సాధ్యమైనంత తొందరలో పరిష్కరించాలని ఆయన తెలిపారు. అర్హత కలిగిన ప్రతి పేదకుటుంబానికి సన్నబియ్యం అందేలా చర్యలు చేపట్టాలని ఆయన తెలిపారు.

అనంతరం అధికారుల ను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్రప్రభుత్వం మార్గదర్శకాలకు అ నుగుణంగా సన్నబియ్యం పంపిణీలో ఎలాంటి లోటుపాట్లకు తావునివ్వకుండా సన్నబియ్యాన్ని పంపిణీచేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. గోదాముల్లో బియ్యం కొరత లేకుండా ఎప్పటికప్పుడు నిల్వలు గమనిస్తూ, చౌకధరల దుకాణాలకు సమయా ను కూలంగా సన్నబియ్యం సరఫరా అయ్యేలా జాగ్ర త్త చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, సుధీర్, జిల్లా పౌరసరఫరాల అధికారి మోహన్‌బాబు, జిల్లా మేనేజర్ వెంకటేశ్వర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

వీడియో కాన్ఫరెన్సును వీక్షిస్తున్న జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్, ఇతర అధికారులు

ప్రజాపంపిణీలో అవతవకలుంటే కఠినచర్యలు

-మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్

జిల్లాకలెక్టరేట్‌లో ప్రజాపంపిణీ సన్నబియ్యం సరఫరా, గోదాంలలో నిల్వలపై సమీక్షించిన జిల్లాకలెక్టర్ గౌతమ్, పాల్గొన్న అదనపుకలెక్టర్ విజయేందర్‌రెడ్డి, డిఆర్‌ఓ హరిప్రియ దృశ్యం

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:
ప్రజాపంపిణీలో రేషన్‌షాపు డీలర్లు ఏదైనా అవతవకలకు పాల్పడినట్లు గమనిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మేడ్చల్‌జిల్లా కలెక్టర్ గౌతమ్ జిల్లామేనేజర్ ఎల్.సుగుణ బాయిని ఆదేశించారు. శుక్రవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో సన్నబియ్యం సరఫరా, గోదాంలలో నిల్వలపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈసందర్భంగా కలెక్టర్ గౌతమ్ ఇప్పటివరకు రేషన్‌షాపులకు సన్నబియ్యం ఎంత పంపిణీజరిగింది. ఇంకా ఎంతపంపవలసి ఉందని జిల్లా మేనేజర్‌ను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. జిల్లాలోగల గోదాంల్లో సన్నబియ్యం నిల్వలపై ఆయన ఆరాతీశారు. నిర్వహణకు సంబంధించిన సూచనలు ఆయన జారీచేశారు. సకాలంలో గోడౌన్‌కు సరుకులుచేరేలా తగు ఏర్పాట్లకు స్టేజ్‌వన్ కాంట్రాక్టర్స్‌తో మాట్లాడి అదనంగా వాహనాలు పెట్టాలని వాటి కోసం చర్యలు తీసుకోవాలన్నారు. సన్నబియ్యం పంపిణీలో ఎలాంటి ఆలస్యం చేయరాదని జిల్లా అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఇతర జిల్లాల నుంచి మేడ్చల్ జిల్లాకు స్టేజ్‌వన్ మూమెంట్ ద్వారా వచ్చే సన్నబియ్యం సకాలంలో రావటానికి డిటిలకు అదనపు బాధ్యతలు అప్పగించటం జరిగిందన్నారు. జిల్లాలో సంబంధిత అధికారులు సమష్టిగా పనిచేసి సన్నబియ్యం పంపిణీ జరిగే విధంగా చూడాలని అధికారులను కలెక్టర్ గౌతమ్ ఆదేశించారు. ఈసమీక్షాసమావేశంలో జిల్లా అదనపుకలెక్టర్ విజయేందర్‌రెడ్డి, డిఆర్‌ఓ హరిప్రియ, జిల్లా మేనేజర్ సుగుణబాయి, పలువురు అధికారులు పాల్గొన్నారు.

వృద్ధురాలినుంచి చైన్ స్నాచింగ్

-పేట్‌బషీరాబాద్ ఎసిపి కె.రాములు

బైక్‌పై లిఫ్ట్ ఇస్తానని నమ్మించి మోసం చేసి బంగారు పుస్తెలతాడు మెడ నుంచి చోరీచేసిన వైనం

విలేకరులతో చైన్‌స్నాచింగ్ కేసుగురించి మాట్లాడుతున్న పేట్‌బషీరాబాద్ ఎసిపి కె.రాములు, సిఐ శ్రీనాథ్ పోలీసులు నిందితుని అరెస్టుచేసిన దృశ్యం

శామీర్‌పేట, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:
వృద్ధురాలి మెడ నుంచి బంగారు పుస్తెలతాడు చోరీ చేసిన నిందితుడు పంది నరేశ్‌కుమార్‌ను పట్టుకుని అరెస్ట్ చేసినట్లు పేట్‌బషీరాబాద్ ఎసిపి కె.రాములు తెలిపారు. మార్చి 28న వృద్ధురాలి మెడ నుంచి చైన్‌స్నాచింగ్ కేసు జరిగిన సంగతితెలిసిందే. వారంరోజులలోపే చైన్‌స్నాచింగ్‌కేసును పోలీసులు ఛేదించారు. శుక్రవారం సాయంత్రం శామీర్‌పేట పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈకేసుకు సంబంధించి పేట్‌బషీరాబాద్ ఎసిపి కె.రాములు మాట్లాడుతూ మార్చి 28న దొంగలమైసమ్మ చౌరస్తా సమీపంలో వృద్ధురాలి మెడనుంచి బంగారు పుస్తెలతాడు (రెండుతులాలు) ఓ వ్యక్తి బైక్‌పై వచ్చి లిఫ్ట్ ఇస్తానని చెప్పి ఎక్కించుకుని వృద్ధురాలిని కొంత దూరంలోనే ఉన్న ఓపెన్ వెంఛర్‌లోకి తీసుకవెళ్లి ఆవృద్ధురాలి మెడలో నుంచి రెండు తులాల బంగారు పుస్తెలతాడును బలవంతంగా లాక్కొని చోరీచేసి పారిపోయినట్లు తెలిపారు. సిసిటివి కెమెరాల ద్వారా శామీర్‌పేట పోలీస్ సిబ్బంది, సిసిఎస్ పోలీసులు, మేడ్చల్ ఎస్‌ఓటి. సిబ్బంది ఆవృద్ధురాలి మెడలోనుంచి చైన్ లాక్కెళ్లిన నిందితుడు పంది నరేశ్‌కుమార్‌ను పట్టుకున్నట్లు తెలిపారు. కీసర మండలం తిమ్మాయిపల్లి ధర్మారంతోటకుచెందిన వృద్ధమహిళ పెన్షన్ తీసుకోవటానికి దేవరయాంజాల్‌కు వెళ్లి తిరిగి వస్తూ దొంగలమైసమ్మ చౌరస్తా వద్ద ఆటో స్టాండ్ వద్ద బస్సు కోసం వేచి ఉండగా బైక్‌పై వచ్చిన వ్యక్తి పంది నరేశ్‌కుమార్ ఆమెను ఎక్కడికి వెళ్తావని అడిగి తనకు ధర్మారంతోట తెలుసు అనిచెప్పి నమ్మించినట్లు బైక్‌పై ఎక్కించుకున్నట్లు తెలిపారు. కొద్దిదూరం వెళ్లగానే రైట్‌సైడ్‌లో ఉన్న వెంఛర్‌లోకి బైక్‌ను తిప్పి ఆపి ఆవృద్ధురాలు బైక్‌పై ఉండగానే ఫోన్ మాట్లాడటం ప్రారంభించినట్లు, తనకు డబ్బులు ఇవ్వటానికి వస్తున్నారని చెప్పి వేచి ఉండమని అనటంతో అనుమానంవచ్చి తన వద్ద ఉన్న కిరాణసంచి తీసుకుని అక్కడినుంచి వెళ్లేందుకు ఆమె ప్రయత్నించినట్లు తెలిపారు. ఆమె వెళ్లే ప్రయత్నం చేస్తుండగా ఆమెను నేలకు తోసేసి మెడలో ఉన్న బంగారు పుస్తెలతాడును లాక్కొని నిందితుడు పంది నరేశ్‌కుమార్ చోరీ చేసి పారిపోయినట్లు వివరించారు. ఈకేసును ఛేదించటానికి నిందితుడిని పట్టుకోవటానికి సుమారు 600వరకు సిసి కెమెరాలను పరిశీలించి నిందితుడిని పథకం ప్రకారం నిఘాపెట్టి ఈచోరీని నగరంలోని అడ్డగుట్ట తుకారామ్ గేట్‌కు చెందిన వ్యక్తి ప్రైవేట్ డ్రైవర్ పంది నరేశ్‌కుమార్‌గా గుర్తించి పట్టుకున్నట్లు ఎసిపి కె.రాములు వివరించారు. నిందితుడినుంచి రెండు తులాల బంగారుపుస్తెలతాడు, సెల్‌ఫోన్, బైక్‌ను స్వాధీనం చేసుకున్నట్లు ఆయన వివరించారు. ఈకేసును చేధించిన శామీర్‌పేట పోలీసులను, ఎస్‌ఓటి, సిసిఎస్ పోలీసులను సైబరాబాద్ సిపి, మేడ్చల్ డిసిపి అభినందనలు తెలిపినట్లు తెలిపారు. దీనిలో శామీర్‌పేట సిఐ శ్రీనాథ్, డిఐ. ఎస్‌ఐలు, సిబ్బంది, పలువురు పోలీసుసంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

భూములు కోల్పోయిన రైతులకు ప్రభుత్వం భరోసా .!

-అర్హత కలిగిన కుటుంబంలో ఒకరికి ఉద్యోగం
-జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్
-సబ్‌కలెక్టర్ కార్యాలయంలో చెక్కుల పంపిణీ

తాండూరు, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:
వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గంలో పారిశ్రామిక పార్క్‌కు భూములు అందిస్తున్న రైతులకు ప్రభుత్వం ఇంటి స్థలం లేదా ఇందిరమ్మ ఇంటిని అందించడం జరుగుతుందని, అదేవిధంగా కుటుంబంలో అర్హత కలిగినవారికి ఇంటికో ఉద్యోగం కల్పిస్తామని జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్ తెలిపారు. కొడంగల్ నియోజకవర్గంలో ఏర్పాటుచేస్తున్న పారిశ్రామికపార్కుకు దుద్యాల మండలం, హకీంపేట్, లగచర్లకు చెందిన 25మంది రైతులు వారికిచెందిన 31.08ఎకరాల భూములు అందించారు. వారికి ప్రభుత్వం ద్వారా రూ.6కోట్ల 20లక్షల పరిహారం మంజూరైంది. ఈమేరకు శుక్రవారం తాండూరు సబ్‌కలెక్టర్ కార్యాలయంలో రైతులకు నష్ట పరిహార చెక్కులను పంపిణీచేశారు. ఈకార్యక్రమానికి జిల్లాకలెక్టర్ ప్రతీక్‌జైన్ హాజరై, జిల్లా అడిషనల్‌కలెక్టర్ లింగ్యానాయక్, తాండూరు సబ్‌కలెక్టర్ ఉమాశంకర్‌ప్రసాద్‌లతో కలిసి రైతులకు చెక్కులను అందజేశారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. పారిశ్రామిక పార్కులకు సొంతభూములు అందించిన రైతులకు ఒకేవిడతలో నష్టపరిహారం అందించడం జరుగుతుందని తెలిపారు. భూములు కోల్పోయిన రైతులకు 150గజాల్లో ఇంటిస్థలం, కటుంబంలో అర్హతకలిగినవారికి ఉద్యోగం అందిస్తామన్నారు. లేదా ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయిస్తామని తెలిపారు. ఎకరంలోపు తక్కువస్థలం ఉన్న రైతులకు 75 గజాల్లో ఇంటిస్థలం కేటాయించడం జరుగుతుందని స్పష్టం చేశారు. రైతులకు అందించిన నష్టపరిహారాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో తహసీల్దార్ కిషన్, అధికారులు పాల్గొన్నారు.

చెక్కులను అందజేస్తున్న కలెక్టర్ ప్రతీక్‌జైన్

సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

నీటిపారుదలశాఖామంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

వీడియోకాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

రంగారెడ్డి జిల్లా ప్రతినిది హైదరాబాద్, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:
ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కలెక్టర్లను ఆదేశించారు. శుక్రవారం ఫౌరసరఫరాలు,నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారితో కలిసి జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, ఫౌరసరఫరాలశాఖ అధికారులతో సన్నబియ్యం పంపిణీపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ, సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఇప్పటికే అన్ని మండల, గ్రామ కేంద్రాల్లో నిర్వహించడం జరిగిందన్నారు. స్థానిక మంత్రులు, స్థానిక ఎమ్మెల్యేలతో చర్చించి మరింత ముందుకు తీసుకురావడానికి కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని కలెక్టర్లను ఆదేశించారు. సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో నిర్వహించాలని, అందుకు తగినవిధంగా స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొని విస్తృతప్రచారం కల్పించాలన్నారు. బియ్యం నాణ్యత పరిమాణానికి సంబంధించి ఎలాంటి ఫిర్యాదులురాకుండా చూడాలని, బియ్యంపంపిణీలో ఎలాంటి అవకతవకలు, పొరపాట్లు జరగకుండా చూడాలని కలెక్టర్లకు సూచించారు. ఇప్పటికే రంగారెడ్డి జిల్లాలో 57 శాతానికి పైగా సన్నబియ్యం చౌకధరల(రేషన్‌షాప్)దుకాణాలకు వచ్చాయని మిగిలిన స్టాక్‌ను రాబోయే రెండురోజుల్లో పంపిణీ చేయాలని మంత్రి అన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్, సంబంధిత అధికారులతో మాట్లాడుతూ, సన్నబియ్యం పంపిణీలో ఎలాంటి అవకతవకలు జరగకుండా ప్రత్యేకంగా శ్రద్ధవహించి పంపిణీ చేయాలని ఆదేశించారు. ఈవీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా అదనపుకలెక్టర్ ప్రతిమాసింగ్, జిల్లా పౌర సరఫరాల అధికారులు శ్రీనివాస్, గోపీకృష్ణ పాల్గొన్నారు.

అక్రమంగా మట్టిని తరలిస్తున్న టిప్పర్‌లు సీజ్

యాలాల, మార్చి 4, ప్రభాతవార్త:
అక్రమంగా మొరం(మట్టి)ను తరలిస్తున్న వాహనాలను సీజ్‌చేసి కేసు నమోదు చేసిన సంఘటన యాలాల పోలీస్‌స్టేషన్ పరిధిలో శుక్రవారం చోటు చేసుకుంది. ఎస్ఐ.గిరన్న తెలిపిన వివరాల ప్రకారం రాజీవ్ గృహకల్ప దగ్గర ఎలాంటి అనుమతులు లేకుండా భారీవాహనాలు హిటాఛీతో తవ్వకాలు చేపట్టి టిప్పర్లతో మొరం తరలిస్తున్నారు. పక్కాసమాచారంతో టాస్క్‌ఫోర్స్, యాలాల పోలీసులు మూకుమ్మడిగా దాడులు చేసి హిటాచి వాహనంతోపాటు టిప్పర్లను పట్టుకొని యాలాల పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ గిరన్న తెలిపారు.

ఎస్సీ,ఎస్టీ,బిసి,మైనార్టీల నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పన

-మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ రాధికాగుప్తా

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:
ఎస్సీ,ఎస్టీ,బిసి,మైనార్టీల నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధికల్పించటానికి ఆర్థికంగా అభివృద్ధిచెందాలన్న లక్ష్యంతో రాష్ట్రప్రభుత్వం రాజీవ్‌యువవికాసంపథకాన్ని అమలుచేస్తుందని, సెలవుదినాల్లోనూ ప్రజాపాలనకేంద్రాలు పనిచేస్తాయని ఈనెల 14వతేదీవరకు దరఖాస్తులుచేసుకోవాలని మేడ్చల్‌జిల్లా అదనపుకలెక్టర్ రాధికాగుప్తా సూచించారు. శుక్రవారం మేడ్చల్ జిల్లాకలెక్టరేట్ నుంచి మున్సిపల్ కమిషనర్లతో టెలికాన్ఫరెన్స్ ఆమెనిర్వహించారు. ఈసందర్భంగా ఆమెమాట్లాడుతూ రాజీవ్ యువవికాసంపథకాన్ని ఎక్కువమంది నిరుద్యోగులు ఉపయో

అక్రమంగా మట్టి తవ్వుతున్న హిటాచికి జరిమానా వేసిన తాసిల్దార్

తలకొండపల్లి ఏప్రిల్ 4, ప్రభాతవార్త; తలకొండపల్లి మండల పరిధిలోని చెన్నారం గ్రామపంచాయతీ పరిధిలో అక్రమంగా మట్టి తవ్వుతున్న హిటాచి ఓనర్ కు జరిమానా వేసినట్లు తహసిల్దార్ నాగార్జున తెలిపారు. తాసిల్దార్ నాగార్జున విరాల ప్రకారం చెన్నారం గ్రామంలోభాస్కర్ రెడ్డి అనే రైతు పొలంలో అక్రమంగా మట్టి తీసేందుకు హిటాచి తో మట్టి తీస్తుండగా గ్రామస్తులు కొంతమంది ఫిర్యాదు మేరకు శుక్రవారం నాడు పొలం వద్దకు వెళ్లి పరిశీలించగా అక్కడ ఒక హిటాచి, ట్రాక్టర్ ఉండడంతో వాటినిసీజ్ చేసి హిటాచి ఓనర్ 50,000, ట్రాక్టర్ ఓనర్కు 5000 రూపాయలు, జరిమానా వేసినట్లు ఆయన తెలిపారు. అదే విధంగా మండలంలో మరొక జెసిబి తో మట్టి తరలించేందుకు జెసిపి ఓనర్కు పదివేల రూపాయలు జరిమానా వేశామని, జరిమాణ మొత్తం డిడి రూపంలో చెల్లించిన హిటాచి, ట్రాక్టర్ జెసిబి లను వదిలివేసినట్లు ఆయన తెలిపారు.

ఉపాధి కూలీలకు అంబలి పంపిణీ

మనూర్, ఏప్రిల్ 4, ప్రభాతవార్త: మండల పరిధిలోని శెల్గిరలో ఉపాధి హామి పనులను నిర్వహిస్తున్న కూలీలకు జిఎంఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంబలిని పంపిణి చేశారు. జిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ గుజ్జపు మచ్చేందర్ ఆదేశాల మేరకు కూలీలకు అంబలిని పంపిణి చేసినట్లు ఫౌండేషన్ ప్రతినిధులు బి తుకారం, శ్రీనివాస్, అభిషవర్, శంకర్‌గౌడ్, ఇస్మాయిల్, సల్మాన్, నారాగౌడ్, రమేష్, అంబుగోండ, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

శివంపేట జడ్పీహెచ్ఎస్‌లో ఘనంగా వార్షికోత్సవం

చౌటకూరు, ఏప్రిల్ 4, ప్రభాతవార్త: మండల పరిధిలోని శివంపేటలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం పాఠశాల వార్షికోత్సవాన్ని విద్యార్థులు ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో తహసీల్దార్, ఎంపిడిఓ, మాజీసర్పంచ్, మాజీ ఎంపిటిసి సభ్యులు, ప్రధానోపాధ్యాయులు వేదశ్రీ, ఉపాధ్యాయులు మల్లేశం, అబ్దుల్ ఖధీర్, మాణిక్యం, విద్యార్థులు పాల్గొన్నారు.

సన్న బియ్యం పంపిణీ

సిర్గాపూర్, ఏప్రిల్ 4, ప్రభాతవార్త: మండల కేంద్రంలో శుక్రవారం తహసీల్దార్ ఉమాశంకర్ సన్నబియ్యం పంపిణి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జంగం స్వప్న శంకరయ్యస్వామి, మాజీ ఎంపిటిసి పీరప్ప,డీలర్ మహేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

గొందిగామలో...

నాగల్‌గిద్ద, ఏప్రిల్ 4, ప్రభాతవార్త: మండల పరిధిలోని గొందిగామలో శుక్రవారం ఇన్‌చార్జి తహసీల్దార్ శివకృష్ణ సన్నబియ్యం పంపిణి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మాణిక్‌రావు పాటిల్, డీలర్ సంఘం అధ్యక్షులు గడ్డే సంగిశెట్టి, నాయకులు శాంతయ్యస్వామి, సంజుపాటిల్, బసవరాజ్ తదితరులు పాల్గొన్నారు.

రాజారాం తండాలో...

కంగ్టి, ఏప్రిల్ 4, ప్రభాతవార్త: మండల పరిధిలోని రాజారాం తండాలో గురువారం మాజీ సర్పంచ్ పల్లవి పర్శురాం సన్నబియ్యం పంపిణి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా చేసిన ప్రతి హామిని అమలు చేస్తు వస్తోందని, రాష్ట్ర ప్రజలు సంక్షేమంగా ఉంటున్నారన్నారు. కార్యక్రమంలో రేషల్ డీలర్ జాదవ్ రవీందర్, మాజీ సర్పంచ్ ఖీరు నాయక్, మాజీ ఉప సర్పంచ్ ముంగీలాల్, లక్ష్మన్, మణిరం,బాబుషింగ్, ధుమ, జాదవ్ బాబు షింగ్, మతురా కిషన్, అశోక్, రాజా రామ్ కిషన్, జాదవ్‌గోపాల్, నాందేవ్, రామ్‌కిషన్ తదితరులు పాల్గొన్నారు.

ఉమ్మడి పుల్కల్ మండలంలో...

పుల్‌కల్, ఏప్రిల్ 4, ప్రభాతవార్త: ఉమ్మడి పుల్‌కల్ మండలంలో శుక్రవారం సన్నబియ్యం పంపిణి కార్యక్రమాన్ని ప్రారంభించారు. చౌటకూరుతో పాటు గంగోజిపేట, గొంగ్లూర్, ఇసోజిపేట తదితర గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నత్తి దశరథ్, గొంగ్లూర్‌లో డిసిసిబి మాజీ డైరెక్టర్ రాంసాని రామచంద్రారెడ్డి, ఇసోజిపేటలో పార్టీ మండల అధ్యక్షుడు మల్లన్న గారి దుర్గారెడ్డి సన్నబియ్యం పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఆయా కార్యక్రమాల్లో తహసీల్దార్ కృష్ణ, మాజీ సర్పంచ్ గొండ్ల బాలాగౌడ్, నాయకులు గోవర్ధన్, ఇమ్మయ్య, వర్కల రమేష్, రామాగౌడ్ కైసర్, అంజయ్య, డీలర్లు ప్రసాద్,పల్లె కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

14వ తేదీలోగా ఆర్‌వైవికి ధరఖాస్తు చేసుకోండి : ఎంపిడివో

మనూర్, ఏప్రిల్ 4, ప్రభాతవార్త: రాజీవ్ యువ వికాసానికి అర్హులైన యువత ఈనెల 14వ తేదీలోగా దరఖాస్తుచేసుకోవాలని ఎంపిడిఓ హైమద్ హుస్సేన్ పేర్కొన్నారు. వ్యవసాయ, ఇతర పథకాలకు ధరఖాస్తు చేసుకునేందుకు 21 సంవత్సరాలు నిండి 55 ఏండ్లలోపు వయసు ఉన్నవారై ఉండాలన్నారు. వ్యవసాయ అనుబంధరంగాలకు 21 నుంచి 60 సంవత్సరాల వారు ధరఖాస్తులు చేసుకోవచ్చన్నారు. కుటుంబంలో ఒకరికి మాత్రమే రుణాలు అందచేయడం జరుగుతుందన్నారు. ఆన్‌లైన్‌లో ధరఖాస్తు చేసుకుని ధరఖాస్తు పత్రాలను మండల పరిషత్ కార్యాలయంలో అందచేయాలని ఎంపిడిఓ హైమద్ హుస్సేన్ సూచించారు.

రేషన్ దుకాణాన్ని తనిఖీ చేసిన డిప్యూటీ తహసీల్దార్

మనూర్, ఏప్రిల్ 4, ప్రభాతవార్త: మండల పరిధిలోని దోసపల్లిలో రేషన్ దుకాణాన్ని శుక్రవారం డిప్యూటీ తహసీల్దార్ మగ్ని తనిఖీ చేశారు. గ్రామంలో సన్నబియ్యం అందుతున్న వివరాలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. సన్నబియ్యంను అందుకోవాలని కార్డు దారులకు సూచించారు. కార్యక్రమంలో డీలర్ అశోక్, రాజు తదితరులు ఉన్నారు.

సిబ్బంది ఎంపికపై నేడు సమావేశం

-మంజీరా సొసైటీ ఇన్‌ఛార్జి జితేందర్‌రెడ్డి

కొల్చారం, ఏప్రిల్ 4 ప్రభాతవార్త: యాసంగి ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వహణకు కావలసిన సిబ్బంది ఎంపికపై సొసైటీ వద్ద ఈ నెల 5వ తేదీన (నేడు) ఉదయం 9 గంటలకు సమావేశం ఉంటుందని సంగాయిపేట మంజీరా వ్యవసాయ ఉత్పత్తిదారుల పరస్పర సహాయక సహకార సంఘం లిమిటెడ్ ఇన్‌ఛార్జి జితేందర్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సంఘ సభ్యులు, రైతులు, గ్రామ పెద్దలు సమయానికి విచ్చేసి కొనుగోలు కేంద్ర నిర్వహణకు తగు సూచనలు, సలహాలు ఇవ్వాలని ఆయన కోరారు.

కళ్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

కొల్చారం, ఏప్రిల్ 4 ప్రభాతవార్త: కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కులను 92 మంది లబ్ధిదారులకు నర్సాపూర్‌లోని సాయికృష్ణ గార్డెన్‌లో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మల్లేష్‌గౌడ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చిలుముల సుహాసినిరెడ్డి, జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్, అడిషనల్ కలెక్టర్ నగేష్‌గౌడ్, తహసీల్దార్ గఫార్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ ప్రభాకర్, డిప్యూటీ తహశీల్దార్ నాగవర్ధన్, రెవెన్యూ సిబ్బంది భూమయ్య, పార్టీ మండల ఉపాధ్యక్షుడు ముత్యంగారి గోవర్ధన్, బీసీ సెల్ నాయకులు వెంకట్‌గౌడ్, బీసీ సెల్ మండల అధ్యక్షులు బండి మల్లేశం, కోనాపూర్ దేవదాస్, మైనార్టీ సెల్ మండల ప్రెసిడెంట్ అక్రమ్, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, జంగిటి నాగరాజు, ఫహస్, నాగభూషణం గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

ఖేడ్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడిడి సన్మానం

నారాయణఖేడ్, ఏప్రిల్ 4 ప్రభాతవార్త: జూనియర్ సివిల్ జడ్జి కోర్ట్ బార్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన భోజిరెడ్డిని సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన న్యాయవాది మోహీద్ పటేల్. అనంతరం నూతన ఉపాధ్యక్షులు చంద్రశేఖర్‌రావు, కార్యదర్శి నరసింహారావు, సహాయ కార్యదర్శి సంగమేశ్వర్‌రెడ్డి, కోశాధికారి సాయిలు, కార్యవర్గసభ్యులు జి. నర్సారెడ్డి, ఆనంద్ స్వరూప్ షెట్కార్, లక్ష్మణ్‌రావులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది మారుతి రెడ్డి, న్యాయవాదులు సుధాకర్, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

రేషన్ షాపులలో మోడీ చిత్రపటాన్ని ఏర్పాటు చేయాలి

బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షుడు రాధా మల్లేష్‌గౌడ్

నర్సాపూర్, ఏప్రిల్ 4, ప్రభాతవార్త : ప్రతి రేషన్ షాపులలో ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపుటాన్ని ఏర్పాటు చేయాలని బిజెపి మెదక్ జిల్లా అధ్యక్షుడు వాల్ దాస్ రాధా మల్లేష్‌గౌడ్ అన్నారు. శుక్రవారం నర్సాపూర్ లోని రేషన్ షాపులను ఆయన బిజెపి నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సన్న రకం బియ్యాన్ని ప్రతి వినియోగదారుడుకి కేంద్ర ప్రభుత్వం 5 కిలటు సిసి రోడ్ల నిర్మాణాలు, రైతువేదిక, డంప్ యార్డు నిర్మాణాలతోపాటు ప్రధాని ఫసల్ బీమా యోజన వంటి పథకాలు రైతులకు అందిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పాప గారి రమేష్ గౌడ్, రాష్ట్ర బిజెపి నాయకులు పెద్ద రమేష్ గౌడ్, గుండం శంకర్, బోర్వెల్ రాంరెడ్డి, బాల్‌రాజ్, సంఘసాని రాజు, బబ్బురి కృష్ణ, డీలర్ అశోక్ పాల్గొన్నారు.

బారి కేడ్లతో షాపింగ్ మాల్స్ ఇష్టారాజ్యం

షాపింగ్ మాల్ వద్దకు చేరుకున్న మహిళలు, అభిమానులు

వికారాబాద్, ఏప్రిల్ 4, ప్రభాతవార్త: వికారాబాద్ జిల్లా గా ఏర్పాటు కావడంతో వాణిజ్యపరంగా దినదినాభివృద్ధి చెందుతుంది. నగరంలో ఉండే పేరున్న షాపింగ్ మాల్స్‌కు సంబంధించిన బ్రాంచ్ లు సైతం ఇక్కడ ఏర్పాటు చేస్తున్నారు. దీంతో వికారాబాద్ పట్టణంతో పాటు, చుట్టూర ఉండే ప్రజలకు హైదరాబాద్ నగరానికి వెళ్ళకుండానే ఇక్కడ వారికి కావాల్సినవి లభిస్తుండటంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారు. పేరున్న షాపింగ్ మాల్స్‌కు ధీటుగా మరికొన్ని షాపింగ్ మాల్స్ సైతం ఇక్కడ ఏర్పాటు చేసి వ్యాపారులు లాభాలు గడిస్తున్నారు. షాద్‌నగర్ ప్రాంతానికి చెందిన ఓ వ్యాపారి వికారాబాద్ పట్టణం రామయ్యగూడ రోడ్డులో జేఎల్ఎం పేరుతో శుక్రవారం షాపింగ్ మాల్ ను ప్రారంభించాడు. ప్రారంభోత్సవానికి 15 రోజుల ముందు నుంచే అత్యధికంగా ప్రచారం చేసుకున్నాడు. గ్రామీణ ప్రాంత ప్రజలు ఎక్కువగా ఉంటారని, నిరుపేదలు సైతం ఉంటారని భావించి రూ.9 లకే కొత్త చీర అంటూతెగప్రచారంచేశారు.దానికితోడు షాపింగ్ మాల్ ప్రారంభోత్సవానికి రాజకీయప్రముఖులను, సినీ తారను ఆహ్వానించారు. రాజకీయ ప్రముఖులను ఆహ్వానించానని, తనకెవరూ అడ్డు చెప్పరని షాపింగ్ మాల్‌నిర్వాహకులు భావించారు. దీంతో పట్టణంలోని ప్రధాన రోడ్డు మార్గాన్ని బ్లాక్ చేసి నానా హంగామా చేశారు. రోడ్డులో సగం వరకు బారీ కేడ్లు, స్టేజీ ఏర్పాటు చేసి ఆర్టిస్టులచే ప్రదర్శనలు ఇప్పించారు. రూ.9 లకే చీర అనగానే దాదాపు 3 వేల మంది మహిళలు ఒక్కసారిగా షాపింగ్ మాల్ వద్దకు చేరుకున్నారు. షాపింగ్ మాల్‌కు సినీ తార వస్తుందని తెలుసుకుని చాలా మంది అభిమానులు సైతం షాపింగ్ మాల్ వద్దకు చేరుకున్నారు. దీంతో ఈ రోడ్డు మార్గంలో వెళ్ళే వాహనదారులు నానా ఇబ్బందులు పడ్డారు. విషయం తెలుసుకున్న పోలీసులు మహిళలను, అభిమానులను కంట్రోల్ చేయడానికి నానా తంటాలు పడ్డారు. ప్రారంభోత్సవానికి రాజకీయ ప్రముఖులు వస్తుండటంతో జనాల రద్దీని తగ్గించేందుకు పోలీసులకు ముచ్చెమటలు పట్టాయి. దీంతో కాసేపు రూ.9 లకే చీర పంపిణీ కార్యక్రమాన్ని నిలిపేశారు. హైదరాబాద్-తాండూరు ప్రధాన రోడ్డు మార్గాల్లో రామయ్యగూడ రోడ్డు మార్గం కూడా ఒకటి. ఈ రోడ్డు మార్గం గుండా లోడ్‌తో ఉన్న లారీలు, బస్సులు, ఇతర వాహనాలు ప్రయాణిస్తుంటాయి. షాపింగ్ మాల్ యజమాని చేసిన నిర్వాకం వల్ల వాహన దారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

-రహదారి బంద్ తో ఇతర వ్యాపారులకు నష్టం..

రామయ్యగూడ రోడ్డు మార్గంలో కొత్తగా ఏర్పడిన షాపింగ్ మాల్స్‌తో పాటు పేరున్న కే.రాజయ్య అండ్ కో బట్టల దుకాణం, జ్వులరీ, డాగా కిరాణ గోధాం, ఇతర పేరున్న వ్యాపార సముదాయాలు ఉన్నాయి. కొత్తగా ఏర్పాటు చేసిన షాపింగ్ మాల్ ప్రారంభోత్సవం కారణంగా ఈ రోడ్డు మార్గాన్ని బంద్ చేయడంతో వారి వద్దకు రావాల్సిన వినియోగదారులు రాకపోవడంతో ఈ ఒక్క రోజులోనే లక్షల రూపాయల నష్టం వాటిల్లిందని, సదరు వ్యాపారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు అనుమతులు ఇచ్చే ముందు ఇతర వ్యాపారులకు ఇబ్బంది కలుగకుండా చూసుకోవాలని, అలా కాకుండా ఇష్టాను సారంగా అనుమతులు ఇచ్చి తమ వ్యాపారాలకు నష్టం వాటిల్లే విధంగా చేయడం సరైంది కాదని అధికారుల తీరుపై పెదవి విరిచారు. గత ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ వద్దకు వచ్చినప్పుడు సైతం ఈ రోడ్డు మార్గం బ్లాక్ చేయలేరని, కొద్ది సేపు వాహనాలు నిలిపారు తప్ప ఇతరులకు ఇబ్బందులు కలిగించలేరని, అలాంటిది కేవలం ఒక ప్రైవేటు వ్యాపారికి ఇంతలా అదికారులు వత్తాసు పలుకడంపై పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

రూ.9 చీర కోసం బారులు తీరిన మహిళలు

ఘనంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల వార్షికోత్సవం

మెదక్ అర్బన్, ఏప్రిల్ 4 ప్రభాతవార్త: శుక్రవారం మెదక్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల వార్షి కోత్సవం ఘనంగా నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ డా. హుస్సేన్ తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ ఉదయకుమార్‌రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ ఉదయకుమార్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఎంతో బాధ్యతగా వ్యవహరించాలన్నారు. తల్లిదండ్రులు కష్టపడి చదివిస్తున్నారని, వారి కష్టాన్ని, త్యాగాలని మరచిపొవద్దని, బాధ్యతను మరువ వద్దని తెలిపారు. నేటి సమాజంలో డ్రగ్స్ పట్ల అత్యంత జాగ్రత్తగా ఉండాలన్నారు. డ్రగ్స్‌కి అలవాటు పడితే జీవితం నాశనం అవుతుందని, విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలన్నారు. అలాగే సైబర్ క్రైమ్ విషయంలోనూ అవగాహన ఉండాలని సూచించారు. ఇప్పటికే మెదక్ జిల్లాలో కోట్లరూపాయలు పోగొట్టు కున్నట్లు చెప్పారు. ఏదైనా మీ ఫోన్‌కి ఓటీపీ వచ్చిందని చెప్పి అడిగి మన బ్యాంకు ఖాతాలను ఖాళీ చేసే ప్రమాదం ఉంటుందని, ఈ విషయంలో మీ ఇంట్లో పెద్దలకు తెలిపి చైతన్య పరచాలని అనారు. అలాగే ప్రమాదాలలో ఎక్కువ మరణాలు బైక్‌ల వల్ల జరుగుతున్నట్టు తెలిపి తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అలాగే ట్రాఫిక్ సిగ్నల్ కూడా తప్పకుండా అనుసరించాలని అన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ హుస్సేన్ మాట్లాడుతూ మెదక్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల రాష్ట్రంలో ఒక ప్రత్యేకతను కలిగి ఉందని, దానిని మరింత ముందుకు తెసుకు వెళ్లడానికి, మెరుగైన న్యాక్ గ్రేడ్ కోసం ప్రయత్నిస్తు న్నామన్నారు. ఈ సందర్భంగా కళాశాల వార్షిక నివే దికను చదివి వినిపించారు. వచ్చే విద్యా సంవత్స రంలో ఇంగ్లీష్, తెలుగు,కామర్స్, పొలిటికల్ సైన్స్ మొదలైన పోస్ట్ గ్రాడ్యుయేషన్ కోర్సులను ప్రారం భించడానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. కళాశాల వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన క్రీడలు, సాహిత్య పోటీల విజేతలకు జిల్లా ఎస్పీ ఉదయకుమార్‌రెడ్డి బహుమతులు అందజేసారు. అనంతరం విద్యార్థులు అనేక సాంస్కృతిక కార్యక్ర మాలు నిర్వహించగా అందరినీ అలరించాయి. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డా. ప్రవీణ్ కుమార్, డా. నాగేందర్ రావు, డా. శ్రీలత, డా. తిరుమల రెడ్డి, డా. శరత్ రెడ్డి, డా. వామన మూర్తి, డా. సి. చంద్ర శేఖర్, సుధారాణి, డా. అరుంధతి, హరిత, నిదర్శిని, విద్యార్థులు పాల్గొన్నారు.

పోచమ్మతల్లి ఆలయంలో ఎమ్మెల్యే పూజలు

పాపన్నపేట, ఏప్రిల్ 4, ప్రభాతవార్త: మండల పరిధిలోని కోడపాక గ్రామంలో పోచమ్మ తల్లి ఆలయ తృతీయ వార్షికోత్సవ ఉత్సవాలకు మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు హాజరై ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యేను సాదరంగా స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. అర్చకులు వేద మంత్రాలు వల్లిస్తుండగా ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో డిసిసి అధికార ప్రతినిధి శ్రీకాంతప్ప, నాయకులు సతీష్‌కుమార్, మహేష్, మోహన్ ఉన్నారు.

పాఠశాలల్లో నమోదు పెంచే బాధ్యత ప్రధానోపాధ్యాయులదే

-జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు

సంగారెడ్డి టౌన్, ఏప్రిల్ 4, ప్రభాతవార్త: 2025-26 విద్యాసంవత్సరంలో పాఠశాలలో విద్యార్థులను చేర్పించే బాధ్యత పాఠశాల ప్రధానోపాధ్యాయులపై ఉందని జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు అన్నారు. పిఎస్ ప్రధానోపాధ్యాయులుగా పదోన్నతి పొందిన వారితో శుక్రవారం సంగారెడ్డిలోని సైన్స్ కేంద్రంలో ఏర్పాటు చేసిన 2 రోజుల శిక్షణా కార్యక్రమానికి డిఈఓ ముఖ్య అతిథిగా హాజరై ప్రధానోపాధ్యాయులను ఉద్దేశించి ప్రసంగించారు. ప్రాథమిక పాఠశాలల్లో నమోదు శాతం పెరిగితేనే పై తరగతుల్లో కూడా అధిక సంఖ్య ఉంటుందని గుర్తు చేశారు. ప్రధానోపాధ్యాయులు సాంకేతిక అంశాలలో ప్రవీణ్యం పొంది సాంకేతిక విద్యను అభివృద్ధి చేయాలన్నారు. కార్యక్రమంలో కోర్స్ డైరెక్టర్ అనురాధ, జిల్లా రిజోర్స్ పర్సన్ అనుముల రాంచందర్, జే బసయ్య, సి జనార్ధన్ జిల్లా అకాడమిక్ అధికారి బాలయ్య, జిల్లా సైన్స్ అధికారి సిద్దారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

నర్సాపూర్, ఏప్రిల్ 4, ప్రభాతవార్త : యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని యాంటి నార్కోటిక్స్ డిఎస్పి పుష్పన్‌కుమార్ సూచించారు. నర్సాపూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సేవా పథకం సౌజన్యంతో తెలంగాణ యాంటీ నార్కోటిక్ బ్యూరో మాదకద్రవ్యాల నిర్మూలనపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపల్ డాక్టర్ దామోదర్ అధ్యక్షత వహించగా డీఎస్పీ పుష్పన్‌కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. వైపు ఆకర్షితులు కాకుండా మీ తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలన్నారు. అనేకమంది యువకులు డ్రగ్స్ మహమ్మారి బారినపడి బంగారు జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారన్నారు. దీంతో యువత అసాంఘిక కార్యక్రమాలు హత్యలు లైంగిక అత్యాచారాలు వంటి నీచమైన పనులకు ఓడి కడుతున్నారని తెలిపారు. ఈ మేరకు యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా కష్టపడి చదివి జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలి అన్నారు.ఈ మేరకు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో యాంటీ డ్రగ్ కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో నార్కోటిక్ సిఐ రామునాయక్,డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ దామోదర్, ప్రోగ్రాం అధికారి డాక్టర్ బి సురేష్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ సమీరా, అధ్యాపక బృందం రమేష్, మహేందర్ రెడ్డి, హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

డివిజన్‌లో తహసీల్దార్‌ల బదిలీ

జహీరాబాద్, ఏప్రిల్ 4, ప్రభాతవార్త: జహీరాబాద్ తహసీల్దార్‌గా పి దశరత్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇంత వరకు తహసీల్దార్‌గా బాధ్యతలు నిర్వహించిన ఎస్ రవీందర్ బదిలీ కావడంతో దశరత్ తహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించారు.

జహీరాబాద్ డివిజన్‌లో పలువురు తహసీల్దార్‌లను బదిలీ చేస్తూ జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ఉత్తర్వులు జారీ చేశారు. జహీరాబాద్ తహసీల్దార్‌గా దశరథ్ బాధ్యతలు స్వీకరించగా ఇంత వరకు తహసీల్దార్‌గా విధులు నిర్వహించిన ఎస్ రవీందర్ కలెక్టర్ కార్యాలయంలోని సి సెక్షన్ సూపరింటెండెంట్‌గా బదిలీ చేశారు. మొగుడంపల్లి తహసీల్దార్‌గా యు శ్రీనివాస్ నియమితులు కాగా ఇంతవరకు విధులు నిర్వహించిన హసీనా బేగం నారాయణఖేడ్ తహసీల్దార్‌గా బదిలీ అయ్యారు.రాయికోడ్ తహసీల్దార్‌గా డిప్యూటీ తహసీల్దార్ కే విజయ్‌కుమార్‌కు పూర్తి స్థాయి అదనపు బాధ్యతలు అప్పగించారు.

హత్య కేసును ఛేదించిన పోలీసులు

జహీరాబాద్, ఏప్రిల్ 4, ప్రభాతవార్త: మార్చి 30న హత్యకు గురైన మ్యాతరి లక్ష్మి కేసును పోలీసులు ఛేధించారు. లక్ష్మితో అక్రమ సం బంధం పెట్టుకుని సహజీవనం సాగిస్తున్న వ్యక్తే హత్య చేసినట్లు పోలీసులు గుర్తించారు. శుక్రవారం పట్టణంలోని పోలీసు ఠాణాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో హత్యకు సంబంధించిన వివ రాలను డిఎస్‌పి రామ్మోహన్‌రెడ్డి వివరించారు. ఝరాసంగం మండలం చిలమామిడి గ్రామానికి చెందిన మ్యాతరి లక్ష్మి భర్త చనిపోవడంతో పస్తా పూర్‌లో నివాసం ఉంటూ కూలీ పనులు చేసుకుం టుండగా కోహీర్ మండలం గొటిగార్‌పల్లి గ్రామానికి చెందిన సత్యారం రమేష్‌తో పరిచయం ఏర్పడి అది కాస్తా వివాహేతర సంబంధానికి దారి తీసి సహ జీవనం సాగిస్తున్నారన్నారు. రమేష్ ప్రవర్తన నచ్చక లక్ష్మి రమేష్‌ను దూరం పెట్టడంతో రమేష్ లక్ష్మిపై ద్వేశం పెంచుకుని అనుమానం పడుతూ 2023 మార్చి 29న ఆర్టీవో చెక్ పోస్టు వద్ద లక్ష్మిని కల్లు తాగించి హత్య చేసేందుకు యత్నించగా అక్కడే ఉనన మ్యాతరి మరియమ్మ అడ్డుకోవడంతో 2024 మార్చి 30న ఉదయం లక్ష్మి ఇంట్లోకి వెళ్లి లక్ష్మిని హతమార్చాడన్నారు. ఈనెల 4న ఉదయం 9 గంటల ప్రాంతంలో పట్టణం నుంచి పారిపోయేందుకు రమేష్ ఆర్టీసి బస్టాండ్ వద్దకు రాగానే రమేష్ కొరకు వాకాబు చేస్తున్న పోలీసులు రమేష్‌ను అదుపులోకి తీసుకుని పోలీసు ఠాణాకు తరలించి రిమాండ్‌కు పంపామన్నారు. హత్య కేసును చేధించిన సిఐ శివ లింగం, ఎస్ఐ ఎం కాశీనాథ్, ట్రైనీ ఎస్ఐ సుజాత, హెడ్‌కాని స్టేబుల్ నరసింహలు, కానిస్టేబుల్ ఓం దేవ్‌లను డిఎస్‌పి ప్రత్యేకంగా అభినందించారు.

నేడు అడిషనల్ సివిల్ జడ్జీ కోర్టు ప్రారంభం

జహీరాబాద్, ఏప్రిల్ 4, ప్రభాతవార్త: జహీరాబాద్ పట్టణంలో నూతనంగా మంజూరైన అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జికోర్టును శనివారం హైకోర్టు న్యాయమూర్తులు పి శ్రీసుధా, అనిల్ జూలకంటిలు ప్రారంభించనున్నట్లు బార్ అసోసియేసన్ అధ్యక్షులు గోపాల్ ఇప్పపల్లి తెలిపారు. ఉదయం 10.30 గంటలకు న్యాయమూర్తులు కోర్టును ప్రారంభిస్తారన్నారు.

రాజ్యాంగ పరిరక్షణ కాంగ్రెస్ ధ్యేయం: ఎమ్మెల్యే శంకర్

పోస్టర్‌ను విడుదల చేస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

షాద్‌నగర్, ప్రభాతవార్త, ఏప్రిల్ : కాంగ్రెస్ పార్టీ అధిష్టానం దేశవ్యాప్తంగా జాతిపిత మహాత్మాగాంధీ గొప్పతనం, రాజ్యాంగం ఆవశ్యకతను ప్రజలకు వివరించబమే జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ ముఖ్య ఉద్దేశమని షాద్‌నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. శుక్రవారం ఎన్‌హెచ్ 44 రెస్టారెంట్‌లో జరిగిన కాంగ్రెస్ సమన్వయ కమిటీ సమావేశాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే శంకర్ మాట్లాడారు. దేశవ్యాప్తంగా అన్ని బ్లాక్‌లు, రాష్ట్రాల్లో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ పేరుతో అభియాన్ కాంగ్రెస్‌పార్టీ ప్రచారోద్యమానికి శ్రీకారం చుట్టనుందని తెలిపారు. జాతిపిత మహాత్మాగాంధీ గొప్పతనం, రాజ్యాంగం ఆవశ్యకతను ప్రజలకు వివరించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని అన్నారు. దేశవ్యాప్తంగా సంవిధాన్ బచావో రాష్ట్రాయ పాదయాత్రను కాంగ్రెస్ పార్టీ నిర్వహించనుందని పేర్కొన్నారు. దే

పేదల కడుపు నింపేందుకే సన్నబియ్యం

చౌడపూర్ ఏప్రిల్ 4 ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం రేషన్ దుకాణాలలో సన్న బియ్యం పంపిణీ చేయడానికి చేపట్టిన పథకంలో భాగంగా శుక్రవారం మండల పరిధిలోని మందిపాల్ గ్రామంలో రేషన్ కార్డు ఉన్నవారికి సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు ఎల్వటి అశోక్ కుమార్ మాట్లాడుతూపేదలకడుపునింపేందుకేసన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టిందని, పరిగిఎంఎల్‌ఏడాక్టర్‌రామ్మోహన్‌రెడ్డి ఆదేశాలతో శుక్రవారంమందిపాల్, పర్సంపల్లి, మల్కపూర్, గ్రామాలలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించామన్నారు... పిఏసిఎస్ వైస్ చైర్మన్ నాగరాజు, డీలర్‌మఠం రాజశేఖర్, గ్రామపంచాయితీ కార్యదర్శి స్వరూప, నాయకులుకోకటంశివశంకర్, యాదయ్య ,పుల్లప్ప, ఏర్కలిరాజు, సంటియాదయ్య, నర్సింలు, బుచ్చయ్య, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి బాల్యమిత్రుల అండ

ఆర్థిక సహాయం అందజేస్తున్న బాల్యమిత్రులు

ఆమనగల్లు, ఏప్రిల్4, ప్రభాతవార్త; బాల్యంలోకలిసి చదువుకున్న మిత్రుడు అకాలమరణం చెందడంతో బాధిత కుటుంబాన్ని బాల్య మిత్రులబృందంపరామర్శించి తమప్రగాఢసానుభూతిని వ్యక్తపరిచారు. ఓదార్చడమేకాకుండా ఆర్థిక సహాయంచేసి ఆ కుటుంబానికి అండగా నిలిచారు. వివరాలలోకి వెళితే..తలకొండపల్లి మండలం జంగారెడ్డిపల్లి గ్రామానికి చెందిన పర్వత్‌రెడ్డి అకాల మరణం చెందారు. ఆమనగల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో2001-02 పదవతరగతి బ్యాచ్‌లో కలిసి చదువుకున్న క్లాస్‌మెట్ విద్యార్థులు పర్వతరెడ్డి మరణవార్త తెలుసుకుని చలించిపోయారు. బాధిత కుటుంబానికి అండగా నిలవాలనే ఆకాంక్షతోమిత్రులందరూచేయిచేయికలిపి రూ.32వేల సమ కూర్చుకుని శుక్రవారం మృతుని స్వగ్రామానికి చేరుకుని మృతుని కుటుంబ సభ్యులకునగదును అందజేశారు. బాల్యమిత్రుల సహాయాన్ని గ్రామస్థులు కొనియాడారు. బాల్యమిత్రులుఆమనగల్లు మాజీవార్డు సభ్యులు ఎర్రవోలు రాజు, రికుప్పల నిరంజన్, సురేష్, బండ కృష్ణ, తోటకృష్ణయాదవ్, మజీద్ పాషా, కిషోర్, శంకర్ ఉన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

వైస్‌ఎంపిపిని సత్కరిస్తున్న మిత్రులు

కడ్తాల్, ఏప్రిల్4, ప్రభాతవార్త:ఆనందం ఉద్వేగం ఆప్యాయత పలకరింపులు చిన్ననాటి జ్ఞాపకాలు చిలిపి ముచ్చట్లు సెల్ఫీలు మధురమైన జ్ఞాపకాలతో ఆ ప్రాంతమంతా సందడిగా నెలకొంది కడ్తాల్ మండల కేంద్రంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో 2001 2022, సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు దాదాపు 23 సంవత్సరాల తర్వాత శుక్రవార ంమైన ి గండికన్వెన్షన ్‌హాల్లోఆత్మీయసమ్మేళనంలోకలుసు కోవడంతోవారిసంతోషాలకుఅవధులులేకుండాపోయాయిఒకరినొకరి ఆప్యాయంగా పలకరించు కున్నారు. తోటిమిత్రుడు కడ్తాల్ మాజీ వైస్‌ఎంపీపీబావండ్లపల్లిఆనంద్, విద్యా బుద్ధులునేర్పినఉ పాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఆనాడు తాము కూర్చున్న తరగతిగదులు, తాము చేసినఅల్లరి, పాఠశాల ప్రాంగణం గుర్తు చేసుకున్నారు. భవిష్యత్తు లోపలు సేవాకార్యక్రమాలు చేయాలని నిర్ణయించారు. పూర్వవిద్యార్థులు కరుణాకర్, లక్ష్మణ్, బాలకృష్ణ, బ్రహ్మ, ధర్మ, రాంగ్య, శ్రీను, వెంకటేష్, జంగయ్య, పాల్గొన్నారు.

బాలికలు యుద్ధ విద్యల్లో రాణించాలి

షాబాద్, ఏప్రిల్ 4, ప్రభాతవార్త: ఆత్మరక్షణ కోసం కరాటే వంటి యుద్ధ విద్యలలోబాలికలు ఆణించాల్సిన అవసరం ఉందని కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షుడు చెన్నయ్య అన్నారు. షాబాద్ మండల కైట్ ఇంజనీరింగ్ కళాశాలలోని మొగిలిగిద్ద గురుకుల కరాటే బెల్ట్‌లను అందజేసి మాట్లాడారు. ప్రస్తుతసమాజంలో అమ్మాయిలకు రక్షణ లేకుండా పోతుందని కరాటేవంటియుద్ధవిద్యలను నేర్చుకుంటే తమను తాము రక్షి ంచుకుంటా రన్నారు. అనంతరం కరాటే నైపుణ్య పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన29విద్యార్థినులకుబెల్టులుప్రధానంచేశారు. ప్రిన్సిపాల్ శివరంజని, వ్యాయామ ఉపాధ్యాయులు రేణుక, పద్మిని నాగజ్యోతి, సత్యమ్మ, పాల్గొన్నారు.

విద్యార్థి దశ ఎంతో కీలకం

జిల్లేడు చౌదరిగూడ, ఏప్రిల్ 4, ప్రభాతవార్త: పిల్లలకు విద్యార్థి ధశ ఎంతో కీలకంగ పనిచేస్తుందని జిల్లెడు చౌదరిగూడ మండలంలోని రావిర్యాల ప్రభుత్వప్రాథమికోన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాములు అన్నారు. శుక్రవారం పాఠశాలలోని6,7 తరగతుల విద్యార్థులకు విడుకోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులు మంచిగ చదవుకుని ఉన్నత శిఖరాలను అదిరోహించాలని ఆకాంక్షించారు. సమాజంలో మంచి పేరు ప్రతిష్ఠలు సంపాదించుకోవాలని తెలిపారు. విద్యార్థులకు మంచి పేరువస్తే వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఎంతో సంతోషపడతారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పవన్‌కుమార్, శివాజి, ఆఫ్రిన్‌బేగం, పల్లవి, మహేష్‌కుమార్, లింగస్వామి, పాల్గొన్నారు.

దాహార్తిని తీర్చడం అభినందనీయం

షాద్‌నగర్, ప్రభాతవార్త,ఏప్రిల్ 4 : వాసవి క్లబ్ షాద్‌నగర్ అధ్యక్షుడు కల్వమాణిక్యం, వాసవిక్లబ్‌వనితషాద్‌నగర్ కల్వ మధుప్రియ ఆధ్వర్యంలో షాద్‌నగర్ బస్టాండ్ ఆవరణలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేయగా, వాసవి క్లబ్ 102వ గవర్నర్ డాక్టర్ సరాపు అనంతం, ఆర్టీసీ డిపో మేనేజర్ ఉషలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవిలో ప్రయాణీకులు, బాటసారుల దాహార్తిని తీర్చేందుకు ఏటా వాసవి క్లబ్, వనిత క్లబ్‌లు చలివేంద్రాలను ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. గత 15 ఏళ్లుగా చలివేంద్రం ద్వారా తాగునీటిని అందించడం హర్షనీయమన్నారు. వాసవి క్లబ్ 102ఏ సెక్రటరీ వినయ సంతోషి, క్లబ్ సెక్రెటరి నవీన్ కుమార్, కోశాధికారి గుబ్బ సురేష్ కుమార్, వనిత క్లబ్ సెక్రెటరీ పిన్నం స్రవంతి, కోశాధికారి పాపిశెట్టి స్వప్న, జెడ్సీలు పాలాది వెంకటరమణ, కొండా రమ, సూరిశెట్టి నరసింహ్మ గుప్త, ఎలుకుర్తి శ్రీనివాస్, వాడకట్టు విజయ్ కుమార్, యంసాని శ్రీనివాస్, పెద్ది రాంమోహ్మన్, బండారు ఆనంద్, పెద్ది విజయ్‌కుమార్‌పాల్గొన్నారు.

తెలంగాణ తొలి విత్తనాల పండుగ ప్రారంభం

కడ్తాల్, ఏప్రిల్4, ప్రభాతవార్త:తొలితెలంగాణ వార్షికవిత్తనోత్సవం స్థానిక విత్తనమే కేంద్రంగా, రైతేలక్ష్యంగా వ్యవసాయంలో వచ్చే సమూల మార్పులతోనే నిజమైన హరిత విప్లవం సాధ్యమని ప్రముఖ పర్యావరణవేత్త ప్రొ. పురుషోత్తమ్ రెడ్డి పేర్కొన్నారు. ఇకపై ఆ హరితవిప్లవమే మనందరికీ రక్ష అని, విత్తనాన్ని సంకరం చేసివ్యవసాయాన్ని రసాయనమయం చేసిన ప్రక్రియ హరిత విప్లవం కాదని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ తొలి విత్తనాల పండుగను శుక్రవారం ప్రారంభించి ఆయన ప్రసంగించార్వు. కౌన్సిల్ ఫర్ గ్రీన్ రివల్యూషన్‌సీజీఆర్, భారత్ బీజ్ స్వరాజ్ మంచ్ సంయుక్తంగా ఏర్పాటు చేసిన ఈ మూడు రోజుల పండుగకడ్తాల్‌మండలం, అన్మాస్‌పల్లిలో ఈపండుగమొదలయింది.

కర్ణాటక ,రాజస్థాన్, తమిళనాడు, కేరళ తదితర రాష్ట్రాల విత్తనాల నిపుణులు, ఆర్గానిక్ సంస్థలతో52స్టాల్స్‌తోఎగ్జిబిషన్‌ఏర్పాటు చేశారు. విత్తనాలు బ్యాంక్ ఏర్పాటుచేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తామని సంస్థ నిర్వాహకులు తెలిపారు. తెలంగాణ విత్తనాభివృద్ధిసంస్థ చైర్మన్ ఎస్.అన్వేష్ రెడ్డి సుంకెటి మాట్లాడుతూసంప్రదాయ విత్తనాలు(గామస్థాయిలో అవగాహనతో విస్తృత పరచాలన్నారు. ఉమ్మడిజిల్లాకేంద్రలల్లోఇలాంటినిర్వహిస్తేసహకారం అందిస్తామని తెలిపారు. ఐఏఎస్సెషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్ మెంట్ మాజీ డైరెక్టర్ జనరల్ డాక్టర్ డబ్ల్యూ రాంపుల్లా రెడ్డి, ఎమినెంట్ సీడ్ కన్జర్వేటర్ (పద్మశ్రీ)రైమతి ఘురియా ఒడిశా, భారత్ బీజ్ స్వరాజ్ మంచ్ జాకబ్ నెల్లితాన్,

విత్తన కేంద్రని ప్రారంభిస్తున్న నిర్వాహకులు

శ్రీకొండా లక్ష్మణ్ తెలంగాణ హార్టికల్చరల్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్. డా.డి.రాజిరెడ్డి, పబ్లిక్‌పాలసీనిపుణులుడా .దొంతినరసింహారెడ్డి, అధ్యక్షులు ె ర .లీలాలక్ష్మారెడ్డి, వ్యవస్థాపకులుకె.లక్ష్మారెడ్డి రైతులు, విద్యార్థులు, ప్రొఫెసర్లు ,మేధావులు, సైంటిస్టులు, డాక్టర్లు పాల్గొన్నారు.

పేదలకు వరం సన్న బియ్యం పథకం

మర్పల్లి ఏప్రిల్4 ప్రభాతవార్త : ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పేద ప్రజలకు వరంలాంవివాని వికారాబాద్ జిల్లాయాయకులు పట్నం ఆశోక్ అన్నారు. మర్పల్లి మండలంలోని మల్లికార్జునగిరి గ్రామాంలో శుక్రవారం నాడు ప్రభుత్వం అమలు చేస్తున్న సన్నబియ్యం పథకాన్ని వారు ప్రారంభించారు. ఈసందర్భంగాఆయనమాట్లాడుతూ కాంగ్రేస్ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలుఅమలుచేయడం జరిగిందని, ప్రజా సక్షేమం, గ్రామాల అభివృద్ధి కాంగ్రేస్ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఎదలు, ధనికులు అనే తేడా లేకుండా అందరికి ప్రతి నెల సన్న బియ్యం పంపిణి చేయడం జరుగుతుందని అన్నారు. కాంగ్రేస్ ప్రభుత్వం ఇచిన మాట ప్రకారం ఇప్పటికి పలు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయడం జరిగిందని ముందు ముందు మరెన్నో సంక్షేమపథకాలుఅమలు చేయడం జరుగుతుందనిఅన్నారు. విలేజ్ ప్రెసిడెంట్ సత్యనారాయణ, వైస్‌ప్రెసిడెంట్ కృష్ణప్రకాష్, యూత్‌పెసిడెంట్ పవన్, ఈశ్వరమ్మ, యువనాయకులు రాజు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

సన్నబియ్యం పంపిణీ పేద కుటుంబాలకు వరం

సన్నబియ్యం పంపిణీ చేస్తున్న నారాయన్‌రెడ్డి

పెద్దేముల్, ఏప్రిల్4, ప్రభాతవార్త: కాంగ్రెస్‌ప్రభుత్వంఎంతో ప్రతిష్టాత్మకంగా ఆహారభద్రత కలిగిన పేద కుటుంబాలకు సన్నబియ్యం పంపిణీ చేయడం వరంలాంటిదనికోటపల్లిమార్కెట్ కమిటి వైస్ చైర్మెన్ ఎస్.నారాయన్‌రెడ్డి అన్నారు. శుక్రవారంపెద్దేముల్‌మండలం మంబాపూర్ గ్రామంలోసన్నబియ్యం పంపిణికార్యక్రమాన్నిఆయనప్రారంభించారు. ఈసందర్భంగా ఎస్. నారాయన్ రెడ్డి మాట్లడుతూ సంపన్నులు తినేబియ్యం పేదలకు కూడా అందించాలనే లక్ష్యంతోసిఎంరేవంత్‌రెడ్డిసన్నబియ్యంపంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించడం చారిత్రాత్మకమనిఅభివర్ణించారు. దేశంలోఎక్కడలేనివిధంగాపేదలకు సన్నబియ్యాన్ని అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ ప్రభుత్వమని అన్నారు. నాయకులుమైపూన్, తెరువటినర్సిములు, మంగలిపాండు, వహీద్, గౌస్, మౌలానా, హకీంప్యాటదస్థప్ప, ఎంగురుఎల్లప్ప, డీలర్‌అశోక్‌రెడ్డి పాల్గొన్నారు.

దేవాలయాల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

పెద్దేముల్, ఏప్రిల్4, ప్రభాతవార్త: దేవాలయాల అభివృద్ధికి ప్రతిఒక్కరు కృషిచేయాలని దేవాదాయ ధర్మదాయశాఖ ఈఓ ప్రవీన్‌కుమార్ అన్నారు. ఈ సందర్భంగాఈఓప్రవీన్‌కుమార్ మాట్లాడుతూ ఈ నెల2న పెద్దేముల్ మండలం మంబాపూర్ గ్రామంలోగల దేవాదాయ ధర్మదాయశాఖకు చెందిన గోపాలక్రిష్ణ, మారుతిదేవాలయాలభూములను బహిరంగవేలంవేసినట్లు తెలిపారు .మారుతి దేవాలయానికిచెందినభూములనుగ్రామానికి చెందిన బల్లమల్లయ్య, గోపాలక్రిష్ణ దేవాలయానికి చెందిన భూములను గ్రామానికి చెందిన బన్నురు నింగప్ప వేలంలో హెచ్చు పారుదారులుగా నిలిచారని అన్నారు. ఇట్టివేలం పాటను దేవాలయాలచైర్మన్లు, ధర్మకర్తల, గ్రామస్థుల, దేవాదాయ ధర్మదాయఅధికార సమక్షంలో నిర్వహించినట్లు ఆయన తెలిపారు.

కుదురుమల్ల లో సన్న బియ్యం పంపిణీ ప్రారంభం

దుద్యాల్, ఏప్రిల్4, ప్రభాతవార్త: రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం మండల పరిధిలోని కుదురుమల్ల గ్రామంలో ఘనంగా ప్రారంభించారు. పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొని ప్రసంగిస్తూ ప్రజా ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉగాది పండుగ పర్వదినం సందర్భంగా సామాన్య, మధ్యతరగతి ప్రజలకు రేషన్ షాపుల్లో సన్నబియ్యం పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. దొడ్డు బియ్యం పంపిణీ వల్ల అనేకమంది ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ప్రజల కోరిక మేరకు సన్న బియ్యం పంపిణీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఈ సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో కొడంగల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ వెంకట్ రెడ్డి, మాజీసర్పంచ్ రఘుపతి, నరసింహులు, రమేష్ గౌడ్, లాలప్ప, రాములు, డీలర్ శివకుమార్ పాల్గొన్నారు.

ఆమనగల్లులో బిజెపి సంబరాలు

ఆమనగల్లులో నరేంద్రమోడీ కటౌట్‌కు పాలాభిషేకం చేస్తున్న బిజెపి శ్రేణులు

ఆమనగల్లు, ఏప్రిల్4, ప్రభాతవార్త: వక్ఫ్ సవరణ బిల్లును ఎగువ, దిగువ సభలు ఆమోదించడంతో హర్షం వ్యక్తంచేస్తూ ఆమనగల్లు మండల బిజెపి శుక్రవారంసంబరాలునిర్వహించింది. పార్టీజెండాలు, ప్రధానమంత్రి నరేంద్రమోడీచిత్రాలనుప్రదర్శిస్తూరాజీవ్‌చౌరస్తాలో నరేంద్రమోడీ చిత్ర పటానికి క్షీరాభిషేకం చేశారు. మండలపార్టీ అధ్యక్షుడు ఎర్రవోలు శ్రీను ఆధ్వర్యంలో జరిగిన సంబరాలలోబిజెపి రాష్ట్ర కార్యవర్గసభ్యుడు కండె హరి ప్రసాద్, మండలసీనియర్‌నాయకులు, కార్యకర్తలుపెద్ద ఎత్తునపాల్గొన్నారు. రాజీవ్‌చౌరస్తాలో సందడిచేసిన కమలనాథులు మిఠాయిలు పంచిపెట్టారు .బిజెపి జెండాలను ప్రదర్శిస్తూ కేంద్రప్రభుత్వానికి అనుకూలంగా నినాదాలు చేశారు. కేంద్రప్రభుత్వంసాహసోపేత నిర్ణయాలతో చేపడుతున్న సంస్కరణలు దేశపురోగతికిదోహదపడుతున్నాయనిహరిప్రసాద్ కొనియాడారు. వక్ఫ్ సవరణబిల్లు ఆమోదంతో ముస్లింలకు ఎటువంటి నష్టం వాటిల్లదని కేంద్ర ప్రభుత్వంస్పష్టంగాచెబుతుందని, వక్ఫ్‌సవరణదేశంలోని పేద ముస్లింవర్గాలకు ఎంతోమేలు చేకూరుస్తుందనికంటెహరిప్రసాద్ పేర్కొన్నారు. కల్వకుర్తికో-ఆప్షన్స్‌వినర్‌గోరటి నరసింహ్మ, చెక్కాల లక్ష్మణ్, మాజీ వార్డుసభ్యులు చెన్నకేశవులు, శ్రీశైలంయాదవ్, మాజీ కోఆప్షన్స్ సభ్యులుఎండిపాషా, ఒగ్గుప్రభాకర్ వరికుప్పల శ్రీను, ఎర్రవోలుమహేష్, వి.శ్రీనివాస్, గండికోట జంగయ్య, పోలేపల్లి శ్రీశైలం, మహేష్ గౌడు, బుచ్చయ్య, పారేశా ఉన్నారు.

విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌ల పంపిణీ

కొడంగల్, ఏప్రిల్ 4ప్రభాతవార్త : విద్యార్థులు క్రమశిక్షణ, ఏకాగ్రతతో చదివితే ఉజ్వలభవిష్యత్తు ఉంటుందని మున్సిపల్ మాజీ చైర్మేన్ ఆర్. జగదీశ్వం రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మేన్ రాజేష్‌రెడ్డి, కాంగ్రేస్ మండల పార్టీ అధ్యక్షులు నందారం ప్రశాంత్, పీఏసీఎస్ అధ్యక్షులు కట్కం శివకుమార్‌గుప్త అన్నారు. శుక్రవారంపట్టణంలోని జడ్పీహెచ్‌ఎస్‌బాలుర, బాలికల ఉన్నత పాఠశాలల్లోని 6,7,8,9తరగతుల ద్యార్థులకుపరీక్షాప్యాడ్‌లనుఅందజేశారు. ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ విద్యార్థులు లక్ష్యసాధనతో చదువుకొని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని అన్నారు. ఎంఈఓరాంరెడ్డి, కాంగ్రేస్ పట్టణ వర్కింగ్ ప్రసిడెంట్ దాము, నాయకులుఆనంద్‌రెడ్డి, మురారి వశిష్ట, కేవీ.రాజేందర్, వెంకటయ్యగౌడ్, మునీర్, సంతోష్, గోపాల్‌రెడ్డి, తలారిశేఖర్ పాల్గొన్నారు.

పకృతి సేద్యంలో ప్రతి రైతు భాగస్వామ్యం కావాలి

శంకర్‌పల్లి, ఏప్రిల్4, ప్రభాతవార్త: ప్రకృతిసేద్యంలో ప్రతి రైతు భాగస్వామ్యం కావాలని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ గౌరవ జిష్ణు దేవ్ వర్మ అన్నారు. శంకర్ పల్లి మునిసిపాలిటీ పరిధిలోని బద్దం సురేందర్ రెడ్డి ఫంక్షన్‌హాల్ లో ఏకలవ్య గ్రామీణ వికాస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రకృతి, సేంద్రియ రైతుసమ్మేళనంలోగవర్నర్ పాల్గొని మాట్లాడారు. అంతకుముందు గవర్నర్‌ను చేవెళ్లశాసనసభ్యులుకాలేయాదయ్యశాలువాలు, పూలమాలలతో సన్మా నించారు. గవర్నర్‌తో కలిసి ఫంక్షన్‌హాల్‌లో రైతులు ఏర్పాటుచేసిన స్టాల్స్‌ను సందర్శించి, వందేమాతరంగీతం ఆలపించి, జ్యోతిప్రజ్వలనచేసి, కార్యక్రమాన్ని ప్రారంభించారు. అదేవిధంగా రైతులకు జ్ఞాపికలను అందజేసి, జాతీయ గీతాలాపనతోకార్యక్రమాన్ని ముగించారు. పజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

రైతుల కష్టాలు తెలిసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ రైతులకు సబ్సిడీపై పనిముట్లు పంపిణీ

షాద్‌నగర్, ప్రభాతవార్త,ఏప్రిల్4 : రైతుల కష్టాలు తెలిసిన వ్యక్తి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అని, ఆయన ముఖ్యమంత్రి అయ్యాక రైతులకు అన్నివిధాల ఆదుకునేందుకు ప్రయత్నిస్తున్నారని, వ్యవసాయ రంగానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మహిళా రైతులకు వ్యవసాయ పనిముట్లను సబ్సిడీపై అందజేశారు. వ్యవసాయ శాఖ సహాయ సంచాలకుడు రాజారత్నం ఆధ్వర్యంలో జరిగిన కేశంపేట మండలం అల్వాల గ్రామానికి చెందిన శ్రీలత, కిషన్‌నగర్ గ్రామానికి చెందిన యాదమ్మ, ఫరూఖ్‌నగర్ మండలం మధురాపూర్‌కు చెందిన అక్షయ, కడియాలకుంట తండాకు చెందిన ధనమ్మ, కొందుర్గు మండలం ఉత్తరాశిపల్లి గ్రామానికి చెందిన మారు, నందిగామ మండలం చేగూరు గ్రామానికి చెందిన మాధవిలకు ఎమ్మెల్యే చేతుల మీదుగా కల్టివేటర్లు అందజేశారు. మొత్తం 18 వేల రూపాయల సబ్సిడీపై రూ.40,500 విలువైన కల్టివేటర్లను అంజేసినట్లు తెలిపారు. రైతు రూ.22,500 చెల్లిస్తే ప్రభుత్వం రూ.18 వేలు సబ్సిడీ ఇస్తుందని ఎమ్మెల్యే వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ ఇది పక్కా రైతు ప్రభుత్వమని, రైతుల సాదకబాధకాలు తెలిసిన వ్యక్తిగా సీఎం రేవంత్ రెడ్డి ఉండడం అదృష్టమన్నారు.



మీడియా అడిగిన ప్రశ్నకు సమాధానం ఇస్తూ ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేయాలన్న డిమాండ్ చాలాకాలంగా ఉందని ముఖ్యమంత్రి దృష్టికి దీనిని తీసుకువెళ్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కేశంపే వ్యవసాయ అధికారిని శిరీష, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహ్మద్ అలీఖాన్ బాబర్, డైరెక్టర్ కరుణాకర్, నాయకులు పురుషోత్తంరెడ్డి, నెహ్రూనాయక్, లింగారెడ్డిగూడ అశోక్, మాజీ డిప్యూటీ సర్పంచ్ సీతారాం, నర్సప్పగూడ కృష్ణ, జాంగారి రవి తదితరులు పాల్గొన్నారు.

పరిశ్రమల సదస్సులతో విద్యార్థుల్లో నైపుణ్యత మెరుగు

ఎన్‌ఎంఆర్ డైరక్టర్ దివ్యనల్ల

అనుసంధాన సదస్సులో పాల్గొన్న విద్యార్థులు, పరిశ్రమల ప్రతినిధులు

ఘట్‌కేసర్‌రూరల్, ఏప్రిల్4, ప్రభాతవార్త:పరిశ్రమలు కళాశాల విద్యార్థులతో అనుసంధాన సదస్సులు నిర్వహించడం ద్వారా వృత్తి నైపుణ్యత పెరుగు తుందని నల్లా మల్లారెడ్డి ఇంజినీరింగ్ కళాశాల డైరక్టర్ దివ్యనల్లఅన్నారు. పోచారంమున్సిపల్ దివ్యానగర్‌లోని నల్లామల్లారెడ్డి ఇంజినీరింగ్ కళాశాల ఏబీఏ విద్యార్థులతో పరిశ్రమల ప్రతినిధులు రెండు రోజులపాటు నిర్వ హించినఅనుసంధానసదస్సు విజయవంతంఅయ్యిందని శుక్రవారం జరిగిన ముగింపు సమావేశంలో డైరక్టర్‌అన్నారు. పరిశ్రమలకు కావాల్సిన విధంగా సదస్సుల ద్వారా విద్యార్థులకు తర్ఫీదును ఇవ్వొచ్చని అన్నారు. కళాశాలకు పరిశ్రమలకు అనుగుణంగా ఇండస్ట్రీ ఇన్‌స్టిట్యూట్ రిసెర్చ్ మీట్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నైపుణ్యకల్గిన విద్యార్థులకు పరిశ్రమల్లో ఎప్పుడుఅవకాశాలుంటాయని అన్నారు. పలువురు పరిశ్రమల నిపుణులు మాట్లాడుతూపరిశ్రమలకుఅవసరమైననైపుణ్యతనువిద్యార్థులు పెంపొందించుకునే మార్గాలనువివరించినట్లు తెలిపారు. ఆయా పరిశ్రమల ప్రతినిధులు, కళాశాల అధ్యాకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గూప్1 ర్యాంకర్‌కు ఘన సన్మానం

మల్లేశ్‌యాదవ్‌ను సన్మానిస్తున్న శ్రీకాంత్‌సింగ్

ఆమనగల్లు, ఏప్రిల్4, ప్రభాతవార్త: గ్రూప్ పరీక్షలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చి ఉత్తమర్యాంకు సాధించిన కావటి మల్లేశ్‌యాదవ్‌ను పట్టణ మాజీ అధ్యక్షులు మెండెం శ్రీకాంత్‌సింగ్ ఘనంగా సన్మానించారు. బిజెపి నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆయన శుక్రవారం మల్లేశ్ నివాసం వద్ద శాలువాతో సత్కరించారు. కాగా మల్లేశ్‌యాదవ్ గ్రూప్1 పరీక్షలో సత్తా చాటిన మల్లేశ్‌యాదవ్ రాష్ట్రస్థాయిలో 187వ ర్యాంకు, మల్లిజోన్‌లో 92వర్యాంకు సాధించిన విషయంతెలిసిందే. ఈమేరకు 6వవార్డు బిజెఎ శ్రేణులతో కలిసి మల్లేశ్‌యాదవ్‌ప్రతిభను కొనియాడుతూ శ్రీకాంత్‌సింగ్ సన్మానించారు. బిజెపినాయకులుపాలాదిశ్రీనివాస్, మల్లయ్య, శ్రీశైలం యాదవ్, గుజ్జరిశ్రీను, లింగం, బ్రహ్మం, శీనివాసచారి, బాలకృష్ణ ఉన్నారు.

సన్న బియ్యం పథకం ప్రారంభం

సన్నబియ్యాన్ని పంపిణీ చేస్తున్న మాజీ సర్పంచ్ సాయిలు,గ్రామస్తులు

దౌల్తాబాద్, ఏప్రిల్ 04, ప్రభాతవార్త:

సన్న బియ్యంతో ప్రతి పేదవాడి కడుపు నిండుతుందని ఈర్లపల్లి మాజీ సర్పంచ్ సాయిలు అన్నారు. కాగ్రెస్ ప్రభుత్వం ఎంతో త్రిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని శుక్రవారంరోజు దౌల్తాబాద్ మండలం ఈర్లపల్లి గ్రామంలోని రేషన్ దుకాణంలో గ్రామస్తులతో కలిసి మాజీ సర్పంచ్ సాయిలు ప్రారంభించారు. నిరుపేదలకు సన్న బియ్యం పంపిణీచేసిసీఎంరేవంత్‌రెడ్డి మాటనిలబెట్టుకున్నారన్నారు. ఈపథకం పేదలగుండెల్లో చిరస్థాయిగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

సీతారామ కళ్యాణ మహోత్సవ ఆహ్వాన పత్రికను ఆవిష్కరించిన ఎమ్మెల్యే

పరిగి ఏప్రిల్ 4 ప్రభాతవార్త : పరిగి పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో శుక్రవారం చౌడాపూర్ మండల కేంద్రంలో శనివారం 5,6 తేదీలలో నిర్వహించే సీతారామ కళ్యాణ మహోత్సవ వేడుకల ఆహ్వాన పత్రికలను డిసిసిఅధ్యక్షులు, పరిగిఎమ్మెల్యేడాక్టర్‌టి.రామ్మోహన్ రెడ్డి ఆవిష్కరించారు. సీతారామదేవాలయ ఉత్సవకమిటీఆధ్వర్యంలో ఎమ్మెల్యేను ఉత్సవాలకు ఆహ్వానించారు..శనివారం సీతార

ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠాపన

-పాల్గొన్న పలుపార్టీల నాయకులు



పూజలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్

షాద్‌నగర్, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:

ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన అత్యంత పవిత్రమైన కార్యమని మాజీ ఎమ్మెల్యే వై.అంజయ్యయాదవ్ అన్నారు. శుక్రవారం ఫరూఖ్‌నగర్ మండలం కందివనం గ్రామ పంచాయతీ పరిధిలోని పిట్టలగడ్డ తండాలో నిర్వహించిన ఆంజనేయస్వామి విగ్రహప్రతిష్ఠ మహోత్సవంలో పాల్గొని ఆయన ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ హనుమంతుడు హిందూధర్మంలో అత్యంతమహత్తరమైన దేవుడని, ఆయన భక్తి,శక్తి,వివేకం,ధైర్యం,శౌర్యం,అచంచల నిబద్ధతకు ప్రత్యేకమని అన్నారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్షుడు లక్ష్మణ్ నాయక్, నాయకులు వీరేశంగుప్తా, వెంకటరెడ్డి, మాజీ సర్పంచులు శివజ్యోతి, అమ్మునాయక్, స్థానికులు శివశంకర్, శంకరయ్యగౌడ్, ఆంజనేయులు,యాదయ్య,నాగరాజు, తదితరులు పాల్గొన్నారు. విగ్రహప్రతిష్ఠ కార్యక్రమంలో షాద్‌నగర్ మార్కెట్‌కమిటీ చైర్‌పర్సన్ సులోచనకృష్ణారెడ్డి, మండలపార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి, బ్లాక్‌కాంగ్రెస్ అధ్యక్షుడు బాల్‌రాజ్ గౌడ్, శ్రీనునాయక్, తదితరులుహాజరై పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో రమేష్‌నాయక్,గ్రామకమిటీఅధ్యక్షుడు నర్సింలుగౌడ్, చంద్రయ్య, బాల్‌రాజ్,యాదగిరి,యాదయ్య,మల్లేష్,డిక్యానాయక్,మోహన్,రతన్,హీరు,హన్మంతు,తీక్యారామ్,దశరథ్,మోహన్‌తుల్సిరామ్ పాల్గొన్నారు.

వైభవంగా వేంకటేశ్వరస్వామి వీధినాటకం

యాచారం, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:

యాచారం మండలపరిధిలోని తాడిపర్తిగ్రామంలో ఏప్రిల్ 5,6,7,8 తేదీల్లో మద్దెల సత్యనారాయణ ఆధ్వర్యంలో శ్రీవేంకటేశ్వర వీధినాటకం కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహిస్తున్నారు. నాలుగురోజులు ఆడే ఈవీధినాటకానికి మండలపరిధిలోని వివిధ గ్రామాలలోని ప్రజలు విచ్చేసి తిలకించాలని అధ్యక్షులు కోరారు. ఈసందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ, కనుమరుగౌతున్నకళలను కాపాడడంకోసమే ఈకార్యక్రమం చేపడుతున్నామన్నారు. కథలద్వారా మనలో నీతీ,నిజాయితీ గతంలోజరిగిన సంఘటనల ఆధారంగా మనజీవనవిధానం, శైలి ఉంటుందని అన్నారు. ప్రభుత్వం వీధి నాటకాలను గుర్తించి ప్రోత్సాహకం అందించాలని ఆయన కోరారు. మన సంప్రదాయాలను కాపాడుకోవాలని ఈకార్యక్రమానికి మండలప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ఉపాధిహామీ కూలీలకు వసతులు కల్పించాలి

శంకర్‌పల్లి, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:

మండలపరిధిలోని ఆయా గ్రామాల్లో ఉపాధిహామీ కూలీలకు వసతులు కల్పించాలని తెలంగాణ వ్యవసాయ కార్మికసంఘం బికెఎయు జిల్లా అధ్యక్షుడు అంజయ్య, రైతుసంఘం రాష్ట్రకౌన్సిల్ సభ్యులు సుధాకర్‌గౌడ్ అన్నారు. కొత్తపల్లి గ్రామంలో మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధిహామీ పనులనుపరిశీలించి మాట్లాడారు.ఎర్రజెండాపార్టీలు వ్యవసాయకార్మికసంఘాలు పెద్ద ఎత్తున 2005కుముందు పోరాడితే 2005లో ఎన్ఆర్ఈజీఎస్ పథకంవచ్చిందన్నారు. ఈపథకం పేదలకు ఉపయోగపడతుంది అనుకుంటే నరేంద్రమోడీ ప్రభుత్వం అధికారంలో వచ్చిన తర్వాత నిధుల కోత విధించి నామమాత్రమైన నిధులను కేటాయించి రోజురోజుకు పథకాన్ని నిర్వీర్య పరుస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. దేశవ్యాప్తంగా 140 కోట్ల జనాభాలో 80కోట్లమంది ఉపాధికూలీలే ఉన్నారని వారందరికీ ఈపథకం ఎంతో ఉపయోగకరంగా ఉందని అలాంటి పథకాన్ని నిర్వీర్యపరచడం అనేది సరైనది కాదు అని నరేంద్రమోడీ ప్రభుత్వానికి హితవు పలికారు. ఉపాధికూలీలకు వసతులు కల్పించి 200రోజులు పనులుకల్పించి రోజుకూలీ రూ.700 ఇవ్వాలని పెండింగు కూలీడబ్బులను వెంటనే విడుదల చేసి వారి అకౌంట్లో వెయ్యాలనివారు డిమాండ్‌చేశారు. లేనిపక్షంలో కూలీలందరినీ సమీకరించి ఎంపీడీవో కార్యాలయం ముందల ధర్నాచేస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో జి.గోపాల్‌రెడ్డి, బికెఎయు డివిజన్ అధ్యక్షురాలు ఇ.స్వరూప, వినోద,టి.మాణయ్య,వెంకటయ్య,సత్తయ్య,మైసయ్య పాల్గొన్నారు.

ఆంజనేయస్వామి విగ్రహప్రతిష్ఠాపనలో ఎమ్మెల్సీ

పూజలు చేస్తున్న ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డి

షాద్‌నగర్, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:

ఫరూఖ్‌నగర్‌మండలం కందివనంగ్రామ పంచాయతీపరిధిలోని పిట్టలగడ్డ తండాలో నిర్మించిన ఆంజనేయస్వామి విగ్రహప్రతిష్ఠాపన, ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన మహోత్సవంలో ఎమ్మెల్సీ నాగర్‌కుంట నవీన్‌కుమార్‌రెడ్డి పాల్గొని ప్రత్యేకపూజలు చేశారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, మాజీ సర్పంచులు అమ్మునాయక్, యాదయ్య, శివజ్యోతి, శేరి శ్రీనివాస్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, శంకరయ్యగౌడ్, శివ, బాబూనాయక్, లక్ష్మణ్‌నాయక్, నరేష్‌గౌడ్, బాల్‌రాజ్, అశోక్‌గౌడ్, దినేష్ సాగర్, గుట్ట రాజు, రమేష్, అనుమారి రాజు పాల్గొన్నారు. అదేవిధంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గసభ్యుడు పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి సైతం విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో పాల్గొన్నారు.

పేదల కడుపు నింపేందుకే సన్నబియ్యం



అప్పాయిపల్లిలో సన్నబియ్యం పంపిణీ ప్రారంభిస్తున్న నాయకులు

కొడంగల్, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:

పేదప్రజల కడుపునింపేందుకే ప్రభుత్వం రేషన్ షాపుల ద్వారా ఉచితంగా సన్నబియ్యం పంపిణీ చేస్తున్నదని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు నందారం ప్రశాంత్,మాజీ ఎంపీపీ ముద్దప్ప దేశ్‌ముఖ్,పీఏసీఎస్ అధ్యక్షులు కట్కం శివకుమార్‌గుప్త అన్నారు.శుక్రవారం మండల పరిధిలోని అప్పాయిపల్లి గ్రామాల్లో చౌక ధర దుకాణాల్లో నన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హమీలను ఒక్కొటిగా అమలు చేస్తున్నదని తెలిపారు.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,ఉచిత విద్యుత్,రైతు రుణమాఫీ,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,ఇందిరమ్మ ఇండ్లు తదితర సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నదని గుర్తు చేశారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమాన్ని విస్మరించిందని రేషన్ షాపుల్లో కేవలం దొడ్డు బియ్యం మాత్రమే పంపిణీ చేశారని,అలాంటిది ప్రస్తుత కాంగ్రేస్ ప్రభుత్వం సీఎం రేవంత్‌రెడ్డి అరు ల్లైన పేదలకు రేషన్ కార్డుతో పాటు ఉచితంగా సన్న బియ్యం అందిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రేస్ నాయకులు గోదల రాంరెడ్డి,మాజీ సర్పంచ్ వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

షాద్‌నగర్ ఎమ్మెల్యేను కలిసిన ఆర్ఎంపిలు

-ఎమ్మెల్యే శంకర్ వద్దకు పరుగులుతీసిన ఆర్ఎంపిలు, పిఎంపిలు

-ఆర్ఎంపిలతీరుపై ఎమ్మెల్యే శంకర్ గుస్సా

ఎమ్మెల్యేతో మాట్లాడుతున్న ఆర్ఎంపి, పిఎంపి వైద్యులు

షాద్‌నగర్, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:

షాద్‌నగర్ పట్టణంలో ఆర్ఎంపిలు, పిఎంపిలు స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ వద్దకు పరుగులు తీశారు. శుక్రవారం రంగారెడ్డిజిల్లా వైద్యఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వెంకటేశ్వరరావు, డిప్యూటీ డిఎంహెచ్‌వో డాక్టర్ విజయలక్ష్మీ సారథ్యంలో పట్టణంలోని అనేక ప్రైవేట్ క్లినిక్‌లపై దాడులు నిర్వహించారు. నాలుగు క్లినిక్‌లను సీజ్ చేశారు. పరిధికిమించి వైద్యంచేస్తూ ప్రజలప్రాణాలతో చెలగాటం ఆడుతున్న వైనంపై ఇటీవలే మీడియాలో వరుసకథనాలు ప్రచురితమయ్యాయి. దీనిపైకన్నెర్ర జేసిన వైద్యఆరోగ్యశాఖ అధికారులు శుక్రవారం ఆకస్మిక దాడులకు దిగారు. పట్టణంలోని కీర్తి పాలీక్లినిక్, మనశ్విని, మరోరెండు క్లినిక్‌లను సీజ్ చేశారు. అయితే వారంరోజులపాటు ఈదాడులు నిరంతరంగా జరుగుతాయని జిల్లా అధికారి వెంకటేశ్వరరావు హెచ్చరించడంతో గత్యంతరంలేక ఆర్ఎంపి, పిఎంపి వైద్యులు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ వద్దకు పరుగులు తీశారు. కాపాడండి మహాప్రభో అంటూ వేడుకున్నారు. పత్రికల్లో తమపై వార్తలురాస్తున్నారని, దీనిఫలితంగా దాడులు జరుగుతున్నాయని ఎమ్మెల్యే ముందు వాపోయారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే శంకర్ సదరు వైద్యులకు ఘాటుగానే సమాధానం ఇచ్చారు. పరిధిదాటి వైద్యంచేయడం ఎందుకని ప్రశ్నించారు. ప్రభుత్వ నిబంధనలు పాటించి అధికారుల సూచనల, సలహాలమేరకు ప్రాథమికవైద్యంచేయాలని ఆసుపత్రులనుపెట్టి ప్రజలప్రాణాలతో చెలగాటమాడడం సబబుకాదని ఎమ్మెల్యే శంకర్ హితవుపలికారు. అంతేకాదు జరుగుతున్న ఘటనల్లో అమాయక ప్రజలు ప్రాణాలుకోల్పోతున్నారని, ఇదిసమంజసం కాదని ఎమ్మెల్యే హెచ్చరించారు.

మీడియాలో రాస్తే నేనేం చేయను ?..

మీడియా ప్రతినిధులు వాస్తవాలు ప్రతిబింబిస్తారని, వాళ్లు వాస్తవాలు రాస్తే నేనేం చేయగలను, వారిని నేను నివారించలేను అంటూ ఎమ్మెల్యే శంకర్ కీలక వ్యాఖ్యలుచేశారు.కొందరుబాధితులుఎమ్మెల్యే ముందు మీడియాపై ఫిర్యాదులుచేయడానికి ప్రయత్నించారు. అయితే ఎమ్మెల్యే వెంటనేవారికి సమాధానంచెబుతూ మీడియాలో వాస్తవాలే వస్తాయని, దానికి తాను ఏం చేయలేనని స్పష్టం చేశారు.

ఎమ్మెల్యేను కలుసుకున్న జిల్లా వైద్యశాఖాధికారి..

శుక్రవారం నాటకీయ పరిణామాల మధ్య జిల్లా వైద్యఆరోగ్యశాఖాధికారులు ఎమ్మెల్యే శంకర్‌ను కలుసుకున్నారు. పట్టణంలో నాలుగు అనుమతి లేని ఆసుపత్రులను సీజ్‌చేసిన తరుణంలో ఆర్ఎంపిలు, పిఎంపిలు ఎమ్మెల్యే శంకర్‌ను ఆశ్రయించగా, అదే సమయంలో డిప్యూటీ డిఎంహెచ్‌వో డాక్టర్ విజయలక్ష్మీ తదితరబృందం ఎమ్మెల్యేను కలుసుకున్నారు. ఈసందర్భంగా జరిగిన విషయాలను వారి ద్వారా ఎమ్మెల్యే తెలుసుకున్నారు. ప్రైవేటు క్లినిక్‌లలో ఎలాంటి క్వాలిఫైడ్ డాక్టర్లు లేకుండా వారి పేర్లతో ఆసుపత్రులు చలామణిలో ఉన్నాయని, అలాంటి వాటిపై కొరడా ఝుళిపిస్తున్నట్లు తెలిపారు.

పట్టాభూమిలో రోడ్డు నిర్మాణంపై కోర్టులో సవాల్‌చేస్తా

-ఎన్ఎంఆర్ విద్యాసంస్థల చైర్మన్ మల్లారెడ్డి

మున్సిపల్ దివ్యానగర్‌లో సిసి రోడ్డు నిర్మిస్తున్న మున్సిపల్ అధికారులు

ఘట్‌కేసర్ రూరల్, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:

పోచారం మున్సిపల్ పరిధిలోని కొర్రెముల రెవెన్యూ పరిధి దివ్యానగర్‌లో తమ ఇంటిముందు మున్సిపల్ అధికారులు శుక్రవారం రోడ్డు నిర్మించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఎన్ఎంఆర్ విద్యాసంస్థల చైర్మన్ మల్లారెడ్డి తెలిపారు. దివ్యానగర్‌లోని తమ ఇంటి ప్రహరీగోడను జనవరిలో హైడ్రా అధికారులు అకారణంగా కూల్చివేశారని అన్నారు. ఈవిషయమై హైకోర్టును ఆశ్రయించగా తదుపరి ఆదేశాలు వచ్చేవరకు ఎలాంటిచర్యలు చేపట్టవద్దని హైకోర్టు ఉత్తర్వులు ఉన్నా తన పట్టాభూమి సర్వేనెంబరు 739లో మున్సిపల్ అధికారులు సిసి రోడ్డును దౌర్జన్యంగా నిర్మిస్తున్నారని అన్నారు. ఈవిషయమై కోర్టులో న్యాయ పోరాటంచేస్తామని ఎన్ఎంఆర్ విద్యాసంస్థలచైర్మన్ మల్లారెడ్డి అన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ఘట్‌కేసర్, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:

విద్యుత్ సరఫరా మెరుగుచేసే పనుల కారణంగా శనివారం కరెంట్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఘట్‌కేసర్ విద్యుత్ ఏఈ బి.యశ్వంత్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ఘట్‌కేసర్ 33/11 విద్యుత్ ఉపకేంద్రం పరిధిలోని 11కెవి బాలాజీనగర్ ఫీడర్ పరిధిలోని బాలాజీనగర్‌లో ఉదయం10గంటలనుంచి 11గంటలవరకు,అంకుశాపూర్ 33/11కెవి ఉపకేంద్రంపరిధిలోని చందుపట్లగూడ 11కెవిఫీడర్‌పరిధిలోని ఎదులాబాద్‌లో మధ్యాహ్నం 3గంటలనుంచి సాయంత్రం4గంటలవరకు విద్యుత్‌సరఫరా ఉండదని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

కలెక్టర్‌ను కలిసిన జిల్లా ఆర్టీఏ అధికారి

సిద్దిపేట, ఏప్రిల్ 4 (ప్రభాతవార్త): సిద్దిపేట జిల్లా కలెక్టర్ మనుచౌదరిని జిల్లా ఆర్టీఏ మెంబర్ మరియు జిల్లా ఓబిసి సెల్ అధ్యక్షుడు డాక్టర్ సూర్యవర్మ మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్కను అందజేశారు. ఈసందర్భంగా డాక్టర్ సూర్యవర్మ మాట్లాడుతూ తనను ఆర్టీఏ అధికారిగా నియమించిన సందర్భంగా బిసిసంక్షేమశాఖ, రవాణాశాఖమంత్రి పొన్నం ప్రభాకర్‌ను, జిల్లాకలెక్టర్ మను చౌదరిలను మర్యాదపూర్వకంగా కలిసినట్లు పేర్కొన్నారు. కాగా రోడ్డు భద్రత గురించి ప్రజలకు అవగాహనకల్పించాల్సిన అవసరం ఉందని, పోలీసు వ్యవస్థకు ప్రజలకు వారధిలా ఉండాలని సూచించారు.

ఎమ్మెల్యేను కలిసిన పరిగి డిపో నూతన మేనేజర్

ఎమ్మెల్యే రామోహన్‌రెడ్డితో డిపో మేనేజర్ సుఖేందర్‌రెడ్డి

పరిగి ఏప్రిల్ 4, ప్రభాతవార్త:

వికారాబాద్‌జిల్లా, పరిగిడిపో నూతన మేనేజర్‌గా సుఖేందర్‌రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. శుక్రవారం డిసిసి అధ్యక్షులు, పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్‌రెడ్డిని మర్యాదపూర్వకంగాకలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ప్రజలకు మెరుగైన రవాణాసౌకర్యాలు అందించేందుకు ఆర్టీసీ కృషి చేయాలని, ప్రభుత్వంనుంచి అన్ని రకాల సహకారాన్ని అందిస్తామని ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి నూతన డిపో మేనేజర్‌కు సూచించారు.

పేదలందరికీ నాణ్యమైన సన్నబియ్యం

-చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్‌పార్టీ ఇన్‌చార్జి పామేన భీమ్‌భరత్

షాబాద్, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:

ప్రజాపంపిణీపథకంలో భాగంగా చౌకధరల దుకాణాలద్వారా అర్హులైన ప్రతి పేదకుటుంబానికి ఒక్కరికి 6కిలోల సన్నబియ్యాన్ని రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అందజేస్తుందని కాంగ్రెస్‌పార్టీ చేవెళ్ల అసెంబ్లీ ఇంచార్జీ భీమ్‌భరత్ అన్నారు. మండలకేంద్రంలో తాళ్లపల్లిగ్రామంలో ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన సన్నబియ్యం పంపిణీని ప్రారంభించి మాట్లాడారు. ఇచ్చినమాటకు కట్టుబడి సిఎం రేవంత్‌రెడ్డి రాష్ట్రవ్యాప్తంగా సన్నబియాన్ని అందజేస్తున్నారన్నారు. కార్యక్రమంలో టిపిసిసి కార్యదర్శులు రామ్‌రెడ్డి, జిల్లా జనరల్‌సెక్రటరీ భార్గవ్‌రామ్, మండలవర్కింగ్‌ప్రెసిడెంట్లు నరసింహులు, చెన్నయ్య, మాజీసర్పంచ్ బర్ల యాదయ్య, సర్దార్‌నగర్ మార్కెట్‌కమిటీ డైరె క్టర్స్ నర్సింలు, శ్రీరామ్‌రెడ్డి,యూత్‌కాంగ్రెస్‌నాయకులు బాలకృష్ణరెడ్డి,మండల అధ్యక్షులు సురేందర్, మన్మర్రి మాజీసర్పంచ్ సత్యం, సీనియర్ నాయకులు పురంపల్లి యాదయ్య,దర్శన్,నందు,వేణు,కిరణ్,చేవెళ్ళ మహిళాకాంగ్రెస్ ఏ-బ్లాక్ వైస్‌ప్రెసిడెంట్ అశ్విని, మండల మహిళాకాంగ్రెస్ అధ్యక్షురాలు స్వరూప, సర్దార్‌నగర్ గ్రామ అధ్యక్షులు అరుణ, బోడంపాడుగ్రామ అధ్యక్షులు నవీన్, సీనియర్‌నాయకులు వెంకటేష్, బందయ్య, అధికారులు, చలం పంతులు, బాస నరసింహులు, సీనియర్ కాంగ్రెస్‌నాయకులు మాణిక్యం, కృష్ణ, తాళ్లపల్లి విలేజ్ ప్రెసిడెంట్ బాలరాజ్, ఆశగారి మల్లేష్, అంబేద్కర్ సంఘం ప్రెసిడెంట్ ఆంజనేయులు, ఎమ్మార్పీఎస్ మండలప్రెసిడెంట్ జగన్, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజల సమస్యలను పరిష్కరించడంలో అశ్రద్ధ

మాజీ మండలపరిషత్ ఉపాధ్యక్షురాలు కాంగ్రెస్ మహిళానేత కర్రె జంగమ్మ

ఘట్‌కేసర్ రూరల్, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:

అక్రమనిర్మాణదారులనుండి ధనదాహార్తిని తీర్చుకోవడంలో ఉన్నశ్రద్ధ ప్రజలసమస్యలు పరిష్కరించడంలో ఏమాత్రం శ్రద్ధ చూపకుండా పోచారం మున్సిపల్ కమిషనర్ వీరారెడ్డి వ్యవహరిస్తున్నారని మాజీ మండలపరిషత్ ఉపాధ్యక్షురాలు కాంగ్రెస్ నాయకురాలు కర్రె జంగమ్మ అన్నారు. మీడియాకు శుక్రవారం విడుదలచేసిన ప్రకటనలో మాజీ మండలపరిషత్ ఉపాధ్యక్షురాలు జంగమ్మ మాట్లాడుతూ పోచారం మున్సిపల్ పరిధిలోని కాచవాని సింగారంలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని గత రెండునెలలుగా పలుమార్లు కమిషనర్‌కు విజ్ఞప్తిచేసినా పట్టించుకోవడంలేదని అన్నారు.తాగు నీటి సరఫరా సక్రమంగాలేక గ్రామస్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నా కమిషనర్ ఏమాత్రం పట్టించుకోవడంలేదని అన్నారు. తాగునీటిసరఫరా నిలిచిపోయి ప్రజలు ఆవస్థలుపడుతున్నారని, కమిషనర్ నిత్యం అక్రమనిర్మాణదారుల నుండి డబ్బులు వసూలుచేస్తూ తనధనదాహాన్ని తీర్చుకోవడంపై ఉన్నశ్రద్ధ ప్రజల మంచినీటి సమస్యను పరిష్కరించడంలో లేదన్నారు. వెంటనే సమస్యను పరిష్కరించాలని లేనిపక్షంలో కాచవాని సింగారం గ్రామస్థులతోకలిసి మున్సిపల్ ఆఫీస్‌ను ముట్టడిస్తామని హెచ్చరించారు. కాంగ్రెస్‌ప్రభుత్వం అధికారంలోకిరావడానికి కృషిచేసినతమకు అధికారుల నిర్లక్ష్యంకారణంగా ప్రజాసమస్యలపై తమపార్టీ ప్రభుత్వంపై పోరాటంచేయాల్సిన దుస్థితికల్పించిన అధికారులతీరు సిగ్గుగా ఉందని మండలపరిషత్ ఉపాధ్యక్షురాలు జంగమ్మ ఆవేదన వ్యక్తంచేశారు.

పరిధికి మించి వైద్యంచేస్తే క్రిమినల్ కేసులు

-జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకటేశ్వరరావు హెచ్చరిక

-షాద్‌నగర్‌లో నాలుగు క్లినిక్‌లు సీజ్

-పలు క్లినిక్‌లకు షోకాజ్ నోటీసులు

అనుమతిలేని క్లినిక్‌ను సీజ్ చేస్తున్న వైద్యాధికారులు

షాద్‌నగర్, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:

తమ పరిధికి మించిన వైద్యం చేస్తే క్రిమినల్ కేసులు తప్పవని రంగారెడ్డి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వెంకటేశ్వరరావు హెచ్చరించారు. శుక్రవారం పట్టణంలో స్థానిక డిప్యూటీ డిఎంహెచ్‌వో డాక్టర్ విజయలక్ష్మీ తదితర సిబ్బంది ఆధ్వర్యంలో విస్తృతతనిఖీలు జరిపారు. పట్టణంలో ఎలాంటి అనుమతులు లేకుండా అసుపత్రులు నిర్వహిస్తున్న నాలుగు ఆర్ఎంపి క్లినిక్‌లను తనిఖీ చేసి సీజ్ చేశారు. పట్టణంలో నిర్వహిస్తున్న కీర్తి పాలీక్లినిక్, ప్రజావైద్యశాల, రాజా మెడికల్‌హాల్ వెనకభాగంలో ఉన్నదవాఖాన, మనిశ్విని క్లినిక్‌లను తనిఖీ చేసి వాటిని సీజ్ చేశారు. కీర్తి పాలీక్లినిక్‌పై డాక్టర్ రాజు అని పేరురాసుకోవడం జరిగిందని, ఇదితప్పని డాక్టర్ వెంకటేశ్వరరావు హెచ్చరించారు. ఈసందర్భంగా పలు క్లినిక్‌లకు షోకాజ్ నోటీసులు జారీ చేస్తున్నట్లు ప్రకటించారు. ప్రాథమిక వైద్యం చేయకుండా ఇష్టం వచ్చినట్లు పరిధి దాటి కొందరు వైద్యం చేస్తున్నారని ఆయన మీడియా సమావేశంలో పేర్కొన్నారు. పరిధికి మించి వైద్యం చేసే వారిపై క్రిమినల్ కేసులు పెడతామని అన్నారు. ఆర్ఎంపిలు, పిఎంపిలు, డాక్టర్ అనేపదాన్ని వాడుకోవద్దని,ప్రథమచికిత్స కేంద్రం అనిమాత్రమే ఉండాలని, ఎవరూ ప్రజావైద్యశాల, వైద్యశాల, ఆసుపత్రి అనే బోర్డులు పెట్టకూడదని హెచ్చరించారు. ఆర్ఎంపిలలో క్వాలిఫైడ్ డాక్టర్స్ సైతం ఇక్కడ విలవిలలాడే పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. వారంరోజులపాటు నిరంతరంగా వైద్యఆరోగ్యశాఖ దాడులు నిర్వహిస్తుందని హెచ్చరించారు. అనుమతిలేని ఆసుపత్రుల్లో బెడ్లు ఉండకూడదని సూచించారు. షాద్‌నగర్ ప్రాంతంలో ఆరోగ్యశాఖ పెద్దఎత్తున నిఘా ఏర్పాటు చేస్తుందని అన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉంటేనే ఆర్ఎంపిల నియంత్రణ జరుగుతుందని, కేవలం క్వాలిఫైడ్ డాక్టర్లను మాత్రమే సంప్రతించాలని, అనవసరంగా ఆర్ఎంపిలు, పిఎంపిలవద్దకు వచ్చి విలువైనవైద్యం చేసుకోకూడదని, దీనివల్ల అనేక దుష్పరిణామాలు కూడా ఉంటాయని హెచ్చరించారు.

ప్రతి ఉద్యోగికి పదవీవిరమణ తప్పదు

-ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి

ఎంపిడిఓ జర్నప్పను సన్మానిస్తున్న ఎమ్మెల్యే

పెద్దేముల్, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:

ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ తప్పదని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పెద్దేముల్ మండలకేంద్రంలో నిర్వహించిన యంపిడిఓ జర్నప్ప, జడ్‌పిహెచ్ఎస్ ఉపాధ్యాయురాలు సంధ్యారాణి ఉద్యోగ విరమణ సన్మాన మహోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యంపిడిఓ జర్నప్ప ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ,వారికివిశేషసేవలు అందించారని అన్నారు. ప్రజాప్రతినిధులతో, నాయకులతో, తోటి ఉద్యోగులతో కలిసిమెలిసి ఉంటూ అందరిమన్ననలు పొందారని గుర్తుచేశారు. ఉపాధ్యాయురాలు సంధ్యారాణి విద్యార్థుల విద్యాభివృద్ధికి ఎంతో కృషిచేసి వారిని ఉన్నతస్థానాలకు ఎదిగేలాచేసారని అన్నారు. పదవీవిరమణపొందిన ఉద్యోగులు శేషజీవితాన్ని సుఖసంతోషాలతోగడిపి సమాజసేవకు తమవంతుకృషిచేయాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో మాజీ జడ్‌పిటిసి, పిసిసి ప్రధానకార్యదర్శి ధారాసింగ్, కోటపల్లి మార్కెట్‌కమిటిచైర్మెన్ అంజయ్య, వైస్‌చైర్మెన్ ఎస్.నారాయన్ రెడ్డి, తాండూరు మునిసిపల్ మాజీ చైర్‌పర్సన్ సునితా సంపత్‌కుమార్, నాయకులు యండి,రియాజ్,శోభారాణి,ఎల్లారెడ్డి, పెండ్యాల ప్రవన్ కుమార్‌గుప్తా, ఉప్పరి మల్లేశం, డివై నర్సిములు, కోహీర్ రవి, యువ నాయకులు రుద్రారం మహిపాల్‌రెడ్డి, మాజీ యంపిటిసి విద్యాసాగర్, ఇందూరు ప్రకాష్, తహసిల్దార్ వెంకటేష్ ప్రసాద్, తాండూరు డివిజన్ డిఎల్‌పిఓ రతన్‌సింగ్, యంఈఓ నర్సింగ్‌రావు, రిటైర్డ్ హెచ్ఎం కిషన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఇంటిపై బిజెపి జెండా ఎగురవేయాలి

-బిజెపి జిల్లా అధ్యక్షులు డాక్టర్ రాజశేఖర్‌రెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న బిజెపి జిల్లాఅధ్యక్షులు డాక్టర్ రాజశేఖర్‌రెడ్డి

వికారాబాద్, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:

భారతీయ జనతా పార్టీ ఆవిర్భావదినోత్సవం సందర్భంగా బిజెపి అభిమానుల ప్రతి ఇంటిపై జెండా ఎగురవేయాలని బిజెపి జిల్లా అధ్యక్షులు డాక్టర్ రాజశేఖర్‌రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని స్వాగత్ హోటల్ హాల్లో భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ సన్నాహకసమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఏప్రిల్ 6న భారతీయజనతాపార్టీ ఆవిర్భావదినోత్సవాన్ని పురస్కరించుకొని గ్రామ,గ్రామాన భారతీయ జనతా పార్టీ ఆవిష్కరణ ఉత్సవాన్ని జరుపుకోవాలని సూచించారు. ఆవిర్భావ దినోత్సవ రోజున ప్రతిగ్రామంలో, ప్రతి ఇంటిపైన భారతీయజనతాపార్టీ జెండా ను ఎగరవేసి పార్టీ ఆవిర్భావదినోత్సవానికి గుర్తుగా ఉత్సవం జరుపుకొనేలా ప్రతీ కార్యకర్త కృషి చేయాలని అన్నారు. సమావేశంలో బిజెపి రాష్ట్ర కార్యదర్శి ఆకుల విజయ, రాష్ట్ర కార్యవర్గసభ్యులు సదానందరెడ్డి, ఈశ్వరప్ప, మిట్ట పరమేశ్వర్‌రెడ్డి, నవీన్, బాలేశ్వర్‌గుప్